Reg No. 1118 315867

విడిపత్రిక అణ్ణన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol - 30. ANDHRA PATRIKA, MADRAS Friday, 10-12-1943 No. 211

టర్కీ విదేశాంగవిధానంలో మార్పురాలేదు

టర్కీ విదేశాంగమంత్రిప్రకటన

అంకారా, డిసెంబరు 9 —

టర్కీ విదేశాంగ నీతిలో మార్పురాలేదని మంత్రి మెనెమెన్సియోగ్లు నేడు పత్రికా ప్రతినిధుల సభలో స్పష్టీకరించాడు. అక్షరాజ్యపత్రికా ప్రతినిధులెవరు ఆసభలో లేరు. మంత్రి యింకా ఇలా అన్నాడు! "యుద్ధపు ప్రస్తుత దశలో కెయిరో సమావేశం బహు ముఖ్యమైన ఉదంతమని చెప్పకతప్పదు. మునుపటి అదానాసమావేశం, మన్నటి ప్రథమ కెయిరో సమావేశంవలెనే ఈ ద్వితీయ కెయిరోసమావేశం ప్రాధాన్యం గలిగి వున్నది"

అయితే, కెయిరో సమావేశం మూలాన యుద్ధానికి దాపులోకి టర్కీ వచ్చిందనని ఊహింపవచ్చునా యని పత్రికా విలేఖరులు డిగిన ప్రశ్నకు ఖండితంగా తిరిగి టర్కీ విదేశాంగ మంత్రి ఇలా ఈ గ్లాటించాడు "టర్కీ విదేశాంగ నీతిలో మార్పురాలేదు

మిత్రమండలికి టర్కీ చేయుగల సహాయం మిక్కుటము, విశేషించి చెప్పదగినదికాకపోయినప్పటికీ, ఒకవిధంగా అమూల్యమైన సేవను మిత్రరాజ్యములకు టర్కీ చేయగలిగివున్నదని మంత్రి మెనెమెన్సియోగ్లు ప్రకటించాడు.

యుద్ధంలో చేరకుండా మిత్రమండలి పక్షం టర్కీ వహించిందని కొందరు పత్రికా విలేఖరులు ఊహించి చేసిన సూచనతో తా నేకీభవించితి నని టర్కీ విదేశాంగ మంత్రి వివరించాడు

ప్రెసిడెంట్ ఇనేనూ, ప్రెసిడెంట్ రూజ్‌వెల్టులకుమధ్య అతిగాఢమైన స్నేహబంధం కలిగిందని ఆయన తెలియజేశాడు

వ్రాతకోత లేమీలేవు

అమెరికా అభిప్రాయములను టర్కీ విశదంగా గుర్తించినదట. మిత్రమండలి ఆదర్శములతో తాము సంపూర్ణంగా ఏకీభవించినట్లు టర్కీమంత్రి తెలియజెప్పినాడు. అందుకనే కెయిరో సమావేశంలో వ్రాతకోత లేమీలేవట. సద్భావం మనసులో వుంటే కాగితాలతో పనియేమి అని టర్కీ మంత్రి ప్రకటించాడు.

కెయిరో సమావేశానంతరం గొప్ప సంతృప్తిగల మనసుతో టర్కీ ప్రతినిధులు స్వదేశం తిరిగివచ్చారు. అన్నివిషయముల సభలో చర్చకువచ్చినవి. యుద్ధసమస్యలు, రాజకీయ సమస్యలు సర్వం చర్చించబడినవి. ఆసభ ఈసభకు మిత్రరాజ్యక్రియం టర్కీని ఆహ్వానించిన విషయం మీరెరుగుదురుగదా యని మంత్రి మెనెమెన్సియోగ్లు పత్రికా విలేఖరులతో అన్నాడు.

దాపరికంలేని చర్చలు

ఈమధ్యాక్రాంతం దాపరికంలేకుండ అన్ని సమస్యలను కెయిరోలో చర్చించాము. కడుపులో వున్నమాట చెప్పివేశాము. చర్చలు ముగిసిన పిదప పరస్పరం విశేషంగా అర్థం జేసుకున్నాము.

"సభలో రష్యాపక్షాన హాజరు కావలసిన విదేశాంగ్ కార్యదూరాన వున్నందున సభకు రాజాలక పోయెను. ఇకర ప్రతినిధులు రష్యా తరఫున హాజరై వుండిరి. ఇదివరకు బ్రిటనుతోవలె నేడు రష్యా, అమెరికాలతో సైతం గాఢమైన సంబంధం టర్కీకి కలిగింది. బ్రిటన్‌తో టర్కీ సంబంధం గాఢతరమైనది." అని మెనెమెన్సియోగ్లు కెయిరో చర్చలను విశదీకరించాడు.

4-వ పేజి చూడుడు

దేశంలో అరెస్టులు

బెల్గాములో 27 అరెస్టులు

బెల్గాం, డిశంబరు 9 —

నగరమున కాంగ్రెసు జెండాలతో ఉద్బోధవాక్యాలు అరుస్తూ ఊరేగింపు జరిపందుకు ఈ దినం పోలీసులు 27 మంది వారిలో 19 స్త్రీలను సహా అరెస్టుచేసిరి - అరెస్టులసంఖ్య తరువాత 31 వరకు పెరిగెను

బొంబాయిలో 7 గురి అరెస్టు

బొంబాయి, డిశంబరు 9 —

ఈ వారి సాయంత్రం కాంగ్రెసు ఊరేగింపు జరుపుటకు యత్నం జరిగినపుడు 7 సుగిని పోలీసులు అరెస్టుచేసిరి

అహ్మదాబాదులో ఊరేగింపులు

అహమదాబాదు, డిసెంబరు 9 —

అహ్మదాబాదు, రైపూరు ప్రాంతంలో యీ వారి ఒక ఊరేగింపును పోలీసులు చెదరగొట్టిరి ఒక పోలీసు స్టేషను పై రాళ్లు రువ్వబడెను ఒక పోలీసు బ్రిటిషుకు గాయాలు తగిలినందున ఆతనిని ఆసుపత్రిలో చేర్చిరి. పోలీసు ఒకవ్యక్తిని అరెస్టు చేశారు

ఈదినం మళ్లీ రెండు ఊరేగింపులు జరగగా పోలీసులు వాటిని చెదరగొట్టిరి మరొక పోలీసుబంబ్రోతు గాయపడెను ఒకనిని అరెస్టుచేసిరి

ఆర్. కే. సిద్ధ్వాగారికి వెరోలు

కరాచి, డిశంబరు 9:—

గత ఒక సంవత్సరంగా సెక్యూరిటీ ఖైదీగానుండు సింధు అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ఆర్. కే. సిద్ధ్వాగారు జబ్బుగా నున్నందున యీ వారి ఉదయం ఒకనెల పెరోలుమీద విడుదలైరి. వారికి గుండెజబ్బు ఉన్నట్లు తెలుస్తున్నది.

కలకత్తాలో నిరుద్యోగుల చావులు

కలకత్తా, డిసెంబరు 9:—

కలకత్తా ఆసుపత్రులలో నిన్నటిరోజున 31 మంది నిరుద్యోగులు మరణించిరి. కొత్తగా 36 గురు చేరిరి. 20 మంది ఆసుపత్రులు వదిలిపోయిరి.

భూ, జలయుద్ధాలు ముందున్నవి

గుంటూరులో పొగాకుకేంద్ర కార్యాలయం

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 8 —

ఇండియాప్రభుత్వమువారు గోధుమవ్యాపారాలకు ప్రత్యేకకేంద్రాలకమిటీలు ఏర్పాటుచేసిన విధంగానే పొగాకు కొబ్బరికాయల చక్కెర వ్యాపారాలకు కూడా కమిటీలు ఏర్పాటుచేయదలంచి యున్నారు

పొగాకుకేంద్రము

పొగాకు వ్యాపారం సెంట్రలు కమిటీకి కావలసిన ఖర్చుకోసం పొగాకు దినుసులపై విధిస్తుది వసూలుచేసే పన్నుల మొత్తంలో నుంచి యీకేంద్ర కమిటీకి కొంత మొత్తం అయా రాష్ట్రీయ ప్రభుత్వాలు యివ్వవలసి యుండును ఇండియా గవర్నమెంటువారు తీర్మానంచేసి ఆర్డినెన్సును జారీచేయుట ద్వారా యీ పొగాకు కేంద్ర సంఘమును నియమించవచ్చును. పొగాకువ్యాపార కేంద్ర కార్యస్థానము గుంటూరులో నెలకొల్పబడును. పొగాకువకు సంబంధించిన ప్రధానసమస్యలు ఆకేంద్ర కార్యస్థానములో పరిశీలింపబడును. ఇండియా గవర్నమెంటువారికి పొగాకువ్యాపారవిషయ సలహాదారుగా కాస్సుగారు నియమింపబడిరి.

4 పరిశోధనాకేంద్రాలు

చుట్టలకు పనికివచ్చే పొగాకున్నూ, హుక్కాకు పనికివచ్చే పొగాకున్నూ, బీడీలకు పనికివచ్చే పొగాకున్నూ, సిగరెట్లకుపయోగపడే వర్జీనియా పొగాకున్నూ 4 పరిశోధన క్షేత్రములను ఏర్పాటుచేస్తారు. పొగాకు వ్యాపారపు పన్నులు వసూలునుండి యీ కమిటీ ఖర్చు నిమిత్తమై సాలీనా 10 లక్షల రూపాయలు యివ్వబడునట్లుగా నిర్ణయించారు. పైజెప్పిన నాలుగు రకాల పొగాకులకున్నూ (1) గుంటూరులో వర్జీనియా సిగరెట్లు పొగాకున్నూ, (2) హుక్కాలకు పనికివచ్చే పొగాకుకు పూరీలోను, (3) బీడీలకు పనికివచ్చే పొగాకునకు గుజరాతులోని ఆనందులోను, (4) చుట్టలకు పనికివచ్చే పొగాకుకు తిరుచినాపల్లిలోను వ్యవసాయ పరిశోధనా క్షేత్రములు ఏర్పాటుచేయడమగును. ఇవిగాక బెంగాలురాష్ట్రంలోను సంయుక్త పరగణాలలోను పంజాబు రాష్ట్రంలోను బొంబాయి రాజధానిలోను మద్రాసురాజధానిలోని గోదావరి జిల్లాలోను కొన్ని చిన్న వ్యవసాయ పరిశోధన క్షేత్రములు ఏర్పాటు చేయబడును. ఈ చిన్న పరిశోధనక్షేత్రములు 20 ఉండును. రైతులు మేలురకపు పొగాకును పైరుచేయునట్లేవి, ప్రోత్సహిస్తాయి పొగాకు పండించే ఆసాములకోసం అపరేటివుసొసైటీలు ఏర్పాటు చేస్తారు. ఆ సొసైటీలు ద్వారా గిడ్డంగులున్నూ పొగాకు పదునుచేసే కొట్టములున్నూ ఏర్పాటు చేస్తారు.

బిళ్ళంవైసెస్సు

బియ్యం కమిటీయొక్క వ్యవహార నిర్వహణ ఖర్చు నిమిత్తం ద్రవ్యంకావాలి. గనుక బియ్యం ఫ్యాక్టరీలో తయారయ్యే బియ్యంమీద సెస్సువిధించి వసూలు చేస్తారట (రైస్ మిల్లుకు తూకం 182 పౌనులు) తూకంగల ఫ్యాక్టరీ బియ్యానికి 0-0-3 సెస్సు వసూలుచేయబడును. ఈ విధంగా వసూలుచేస్తే సాలీనా 30 లక్షల రూపాయిలు వసూలుకాగలవు. ఈ బియ్యం సెంట్రలుకమిటీని చాలా జరూరుగా నియమించవలెను. గనుక, వైస్రాయి ఆర్డినెన్సును జారీచేయుటవల్ల నియమించవచ్చును.

కొబ్బరివ్యాపారం

కొబ్బరికాయల వ్యాపారం సెంట్రలు కమిటీని నియమించుట విషయంలో మద్రాసు రాష్ట్రప్రభుత్వమున్నూ మైసూరు ప్రభుత్వమున్నూ తిరువాన్కూరు ప్రభుత్వమున్నూ అంగీకరించాయి. కొచ్చిను ప్రభుత్వంతో ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. కొచ్చిను ప్రభుత్వంకూడా అంగీకరించినతోడనే సదరు కమిటీని ఏర్పాటుచేసే విషయమై కావలసిన చట్టం శాసింపబడును. ఈ కొబ్బరికాయల కమిటీ ఖర్చు నిమిత్తమై ఒక సెస్సు విధింపబడి వసూలుచేయుదురు.

భారత సహకారం అవసరము

అమెరికాపత్రిక వ్యాఖ్య

న్యూయార్కు, డిసెంబరు 8 —

"పయం" అనే అమెరికా పత్రిక నేడు ఇలా వ్రాసింది — "సర్ స్టాఫోర్డు క్రిప్సు మనకు అవసరంగా కావలెను అట్టిదికాపుట్ట లేదు కైరోలో జపాను సామ్రాజ్యానికి సంబంధించి మాత్రమే మనం ఆదర్శాలు మాట్లాడాము కొరియనుల కొక్కరికి మాత్రమే స్వాతంత్ర్యాన్ని వాగ్దానంచేశాం జపానువారి నిరంకుశత్వం ఎలాంటిదో కొరియా దేశస్థుల కంటె చెప్పగలవారుండరు. మనం మాత్రం ఇంకటితో ఆగక ఇంకో అడుగు ముందుకెళ్లాలి. మన ప్రయత్నాల్లో భారతదేశంలోని మహానాయకుల సహకారాన్ని చూరగొనటానికి సమర్థమైన పరిష్కారం అత్యవసరము."

ఐరోపాపైన దాడి యుద్ధంలో రెండోఘట్టం

అమెరికా యుద్ధకార్యదర్శి ప్రకటన

వాషింగ్‌టన్, డిశంబరు 9:—

మిత్రులకు గొప్ప గొప్ప భూ సముద్రయుద్ధాలు ముందేవున్నవని అమెరికా యుద్ధ మంత్రి హెన్రీ స్టిమ్సను చెప్పాడ "ఇప్పటికీ యుద్ధంలో మొదటిదశ దాటి, ఐరోపాఖండంమీద దండయాత్ర సాగించి జర్మనుల సేనావాహినిని ప్రత్యక్షంగా విశాల రణరంగంలో మనం ఎదుర్కొనలేదు; బలీయమయిన జపాను నౌకాశక్తిని అదేవిధంగా దీకొనలేదు అమెరికాకు పెర్ల్‌హార్బర్ నాటినుండి పసిఫిక్‌లో కలిగిన విజయము కేవలం పరివ్యాప్త తుల్యములు, శత్రువుగర్వానికి తాకిడి కలగలేదు."

"నిజానికి జర్మనీని ఎదిరించి యుద్ధభూమిలో ప్రత్యక్షంగా మిత్రరాజ్యములలో రష్యా ఒక్కటే దీకొన్నది. అమెరికా సేనలలో అత్యధికసంఖ్య ఇంకను స్వదేశంలోనే వున్నది."

"శత్రుబలిమిని మరింత బాహాటంగా విశాలతర రంగంలో మనం ఎదుర్కొన్నప్పుడు యుద్ధంలో రెండవదశ ప్రాప్తిస్తుంది. ఆక్కడనుంచి చివరదశలోకి వెళ్లి, యుద్ధముగించుకుంటాము."

"రోము నగరానికి దారితీసే రస్తాన అధీనం చేసుకోవడానికి జరిగిన పోరాటం ఉభయపక్షములందు చాలమంది గాయపడి, మరణించారు. పూర్తివివరాలు ఇంకా తెలియలేదు ఇటీవలి ఇతర పోరాటములలో ఇటలీ రంగంలో 1929 మంది చనిపోయినారు. 7809 మంది గాయపడినారు. 2780 మంది కనిపించవలసి వుంది."

మార్షల్ స్టాలిన్, ఆయన సహచరి మార్షల్ వొరోషిలోవ్ పెనారాక్ సభ జయప్రదం కావడానికి ముఖ్య కారకులనీ, స్టాలిన్ వివేకం, సమస్యల విపులీకరణంలో ఆయనకుగల ప్రజ్ఞావిశేషం చర్చలలో బహు బాగా తోడ్పడినవనీ స్టిమ్సన్ ప్రకటించాడు.

ఇండియాకు అట్లాంటికు ఛార్టరు అన్వయము

ఏనాడో ప్రారంభమైనదని ఎమెరీవాదం

లండను, డిసెంబరు9:—

భూత భవిష్యత్ వర్తమానకాలములలో భారతదేశమునందు బ్రిటను అవలంబించుచున్న విధానము అట్లాంటిక్ ఛార్టరు సిద్ధాంతముల కనుగుణముగా నున్నదని యునైటెడ్ ప్రెసువారితో ప్రత్యేకముగా మాట్లాడుచు ఇండియామంత్రి ఎమెరీగారు ప్రకటించిరి.

భారతదేశములో అరాజకము, అంతఃకలహములు కలుగకుండ చేయగల రాజ్యాంగ విధానము తయారుకాగానే భారత స్వపరిపాలనమును ప్రోత్సహించుట బ్రిటిషువారి ఉద్దేశ్యమై యున్నది.

బెంగాలు క్షామము

బెంగాలు క్షామము భగవత్కృతము. స్థానికాధికారులు సరియైన చర్యలు గైకొనక పోవుటవల్ల, ఈ విపత్తును పురస్కరించుకొని భారతదేశమునకు యింకా ఎక్కువ స్వాతంత్ర్యము నొసంగు ప్లానులను బ్రిటను అపియుంచునను సూచన కెట్టి ఆధారము లేదు. ప్రారంభమున అనేక యిబ్బందులు కలుగునని భారత స్వాతంత్ర్యమునందు గాఢాభిమానము కలవారు సైతము అంగీకరించుచున్నారు. ఈ కష్టములు త్వరలో తొలగునని మనము ఆశించుచున్నాము, నమ్ముచున్నాము. యుద్ధ పరిస్థితులవల్ల యిబ్బందు లేర్పడినను భారత దేశములో రాష్ట్రీయ స్వపరిపాలనము సాగుచున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములయందలి వివిధ దేశముల ప్రభుత్వములకు యెంత గొప్ప అధికారములు కలవో భారతదేశమునందలి రాష్ట్రీయప్రభుత్వములకు గూడ అంత గొప్ప అధికారములు కలవు. కాంగ్రెసు పార్టీ కార్యవర్గములు సహాయనిరాకరణము గావించుటవల్ల ఈ అధికారములలో రెట్టిమార్పు కలుగలేదు. పంగదేశములలో పైరులు నాశమై పంటనష్ట మగుటయే బెంగాలు క్షామమునకు కారణము. దురదృష్టవశాత్తు ఈ విషయము ఆలస్యముగా కనుగొనబడెను. బర్మా బియ్యపు దిగుమతులపై ఆధారపడియుండు ప్రాంతములలో కరువు యేర్పడునని 1942 సంవత్సరము అంతమునకే భయ మేర్పడియుండెను. రాష్ట్రీయప్రభుత్వములతోకలిసి కేంద్ర ప్రభుత్వమువారు చర్యలు గైకొనుటవల్ల ఆ ఉపద్రవము తొలిగెను. లేకపోయినచో బెంగాలు క్షామముకన్న ఘోరమగు క్షామం అప్పుడు యేర్పడియుండెడిది. ధాన్యలోపంవల్ల కలిగిన యిబ్బందులను తామెదుర్కొనగలమని అప్పుడు బెంగాలు ప్రభుత్వమువారు తమ ప్రధానిద్వారా చెప్పియుండిరి. కాని పైరులు నాశమగుటవల్ల బెంగాలు ప్రభుత్వము వారిఆంచనాలు తారుమారయ్యెను. తమ తమ వ్యవహారములలో నిమగ్నమైయున్న యితర రాష్ట్రీయులవారును, రవాణా సౌలభ్యము యిబ్బంది పడుచున్న బ్రిటిషువారును సహాయము చేయవలసివచ్చెను. ఆహారలోపమువల్లనూ, రోగములవల్లను ప్రజలు మరణించు చుండుటను భయ మింకను వున్నను యిప్పుడు విషమదశ తొలగినది. ఈ విషమస్థితిని తొలగించుటకు వారెలు ప్రభువు చేసిన సహాయము, పైనిపలు ఉదారభావములతో చేసిన సహాయము చాలవరకు తోడ్పడినవని నిస్సంశయముగా చెప్పవచ్చును. రాష్ట్రీయస్వపరిపాలనమును రద్దుచేయు ప్రమేయ మేమియు ఇందువల్ల కలుగదు. తమకు గల అధికారములనుసరించి బెంగాలు ప్రభుత్వమువారు చర్యగైకొనుచుండుటయే యిందు కనిపించును. బెంగాలు

2-వ పేజీ చూడుడు

త్యాగశీలురగు సేవికలు ఆదర్శనీయ తల్లులు

గుంటూరు స్త్రీల కళాశాల నుండి బయలు వెడలాలి

శ్రీమతి కామేశ్వరమ్మగారి సందేశ-

గుంటూరు, డిసెంబరు 10:—

ఆంధ్ర విశ్వవిద్యాలయపు సెనేటు సభ్యురాలును అఖిలభారత మహిళామహాసభ స్థాయిసంఘ సభ్యురాలును అగు శ్రీమతి పిద్దాడ కామేశ్వరమ్మగారిని మా ప్రతినిధి సందర్శింప గుంటూరులో స్థాపింపబడనున్న స్త్రీల కళాశాల విషయమై వారిక్రింది అభిప్రాయములను తెలిపిరి:—

గుంటూరులో స్త్రీల కళాశాల స్థాపింపబడుచున్నదను వార్త ఆంధ్రదేశమునందలి స్త్రీలందరకును అధికమగు ఆనందమునుకలుగజేసినది, దీక్షబూని ఆంధ్రదేశపు స్త్రీలు ఉన్నతవిద్య నభ్యసించుటకై ఇట్టి సౌకర్యము కలుగజేయుచున్న గుంటూరు మునిసిపలు సంఘంవారిని మనఃపూర్వకముగ అభినందించుచున్నాను. రేపటి దినం లేడీ హార్డింగ్ కళాశాలకు మద్రాసు గవర్నరుగారు శంఖుస్థాపన మొనర్చుటతో ఆంధ్రదేశంలోని స్త్రీలకు ప్రత్యేక కళాశాల యుండవలయునని యిచ్చాళ్లనుండి మా మన

3 వ పేజి చూడుడు

శ్రీకాకుళంలో గవర్నరు

శ్రీ గోపాలరెడ్డిగారి విడుదల

ఇంకా 24 రు కూడా విడుదలైరి

మదరాసు, డిసెంబరు 10:—

శ్రీ గోపాలరెడ్డిగారు ఎట్టి షరతులేక విడుదల చేయబడిరి. వీరు ప్రస్తుతం పెరోలుపై విడుదలై యున్నారు.

వీరితోపాటు మరో 24 గురు రాజకీయ ఖైదీలను గూడ ప్రభుత్వంవారు షరతులు లేకుండా విడుదలచేసిరి.

నష్టపడిన ప్రదేశాల తనిఖీ

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, డిశంబరు 9:—

గవర్నరు సర్. ఆర్థర్ హోప్‌గారు, వారి సతీమణి నిన్నటి వుదయం 10 గంటలకు శ్రీకాకుళంరోడ్ రైల్వే స్టేషన్‌లోదిగి అచ్చటయున్న హోజిజమాల్ ధాన్యపుమిల్లును దర్శించిరి. పిమ్మట కారుపై 9 మైళ్లదూరమునయున్న శ్రీకాకుళం పట్టణమునకు చచ్చుచూ వారిపొడుగునయున్న మహా వృక్షములు సమూలంగా నేలమట్టమగుటయు, గ్రామములలోని నష్టపడిన గృహములను చూచిరి. గాలివానకు దెబ్బతినిన గవర్నమెంటు హాస్పటలు మెట్రన్నటివార్డున్నూ, మ్యునిసిపల్ హైస్కూలును చూచిరి. హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ నాయిని సుబ్బారావుగారు, మ్యునిసిపల్ కమిషనరు నాగభూషణ నాయుడుగార్లు వెంటనుండి తుఫానువల్ల హైస్కూలు బిల్డింగులకు కలిగిన నష్టములను విశదపర్చుచుయుండున్న టేపరీ పందిరు: నుచూపిరి గవర్నరుగారు గ్రాంటుకు దరఖాస్తుపెట్టుకోమనిరి. శ్రీనివాసన్ ఆస్పత్రిని గవర్నర్ సతీమణికంటిన పిమ్మట వీరు సబ్‌కలెక్టరు శ్రీ డి. జె. సి. క్రాలీ, ఐ. సి. ఎస్. గారి బంగాళాకు జనిరి.

జిల్లా విభజన అవసరం

అచ్చట శ్రీకాకుళం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చల్లా నరసింహంనాయుడు, ఎం. ఎల్. ఎ. గారు గవర్నర్‌గారికి శ్రీకాకుళ పట్టణపూర్వపు వైభవమును తెల్పుచు యీస్టిండియా కంపెనీవారి కాలంలోకూడ ఈ పట్నం జిల్లాకు ముఖ్యపట్నంగా నుండెడిదనియు, మహ్మదీయుల కాలమునాడుకూడ రాజధాని ముఖ్యపట్టణముగ నుండెడిదనియు, 80,000 జనాభాయుండి, 1885 సం॥ లో బరంపురమును, జిల్లాకు ముఖ్య పట్టణముగ నుండెననియు, తదాదిగా క్షీణించినదనిరి. కాని దరిమిలా 7, 8 సంవత్సరములనుండి అనగా ఒరిస్సారాష్ట్ర నిర్మాణానంతరము తిరిగి ఈ నగరం పూర్వపు వైభవత్వ మొందుచున్నదనియు, ప్రస్తు

4-వ పేజి చూడుడు

మిర్చిపొగాకుఎగుమతులపై నిర్బంధాలు

అడ్వైజరు రామమూర్తికి గుంటూరువర్తకుల విజ్ఞప్తి

గుంటూరు, డిశంబరు 10:—

నేటిదినం ఉదయం 8-30 గంటలకు గుంటూరులోని భారతవర్తకసంఘం వారు మద్రాసు గవర్నరు అడ్వైజరు శ్రీ యస్. వి. రామమూర్తిగారికి స్వాగత మొసగుచు ఒక విజ్ఞాపన పత్రము సమర్పించిరి.

ఆ విజ్ఞప్తిలో తుంగభద్ర ప్రాజెక్టు విషయమై వారోసగిన అభయమునకు ఆహార పదార్థముల సప్లయి సరఫరా విషయమై వారు గావించుచున్న కృషిని ప్రశంసించి నీటి సౌకర్యముల అభివృద్ధిపరచి అధిక ఆహారోత్పత్తికి తోడ్పడవలయునని సంఘంవారు కోరిరి. గుంటూరు జిల్లాలోని ఆత్మకూరు సంపింగు ప్రాజెక్టుక్రింద మరి 400 ఎకరములను సాగుచేయు వీలున్నదని సూచింపబడెను. పంటల విషయమున గుంటూరు జిల్లాను భారత ప్రాంతముగానే పరిగణించి జిల్లానుండి పరిబియ్యం ఎగుమతులను నిషేధింపవలెనని కోరిరి.

బొగ్గు, కట్టెలకు గిరాకి

జిల్లాలో బొగ్గులకు కట్టెలకు అపరిమితమగు గిరాకి ఏర్పడినదనియు, ఆ విషయమై ప్రభుత్వమువారు తగు సదుపాయం కలుగజేయనిచో స్థానికవ్యాపారమునకు అందు ముఖ్యముగ పొగాకు వ్యాపారమునకు తీరని నష్టము కలుగుననియు సూచింపబడెను.

మద్యపాననిషేధము - అమ్మకపు పన్ను

అమ్మకపుపన్ను రేటు అధికముచేయుటవల్ల సరకులధరలు పెరిగి సామాన్యప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుచున్నదనియు లెక్కల విషయమున వర్తకులు ప్రభుత్వోద్యోగులపెట్టు హింసకు గురియగుచున్నారనియు, తెలుపబడెను. రాష్ట్రంలో మద్య

3 వ పేజి చూడుడు

శ్రీ యద్దనపూడి పుల్లయ్యగారి అరెస్టు

గుంటూరు, డిశంబరు 9:—

నిన్న సాయంకాలము శ్రీయుత యద్దనపూడి పుల్లయ్య (కాంగ్రెసు) గారిని స్థానిక పోలీసువారు అరెస్టుచేసి, జైలులో ఉంచారు.

సీసా 1 కి 1 రూపాయి.

లివర్‌జన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించునట్టివియు అయిన మంగులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను బోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

SPK.24 TG.

స్టాండర్డ్ ఫార్మస్యూటికల్‌వర్క్సు లిమిటెడ్, ఆఫ్, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

కావలెను

నిత్య కృత్యములో ఉపయోగపడు అనేక రకముల ఆయుర్వేద సామానులను అమ్ముటకు ఆర్డరు జరుపుకొనవలెను. మిక్కిలి లాభకరమయినది. అనుభవము సమర్థత ఇట్టి పరుమానము యివ్వబడును. యోగ్యత పత్రముల నకలులతో క్రింది చిరునామాకు దరఖాస్తుచేయ గోరెదము. బాక్సు నెం. 14 కి C/o "ఆంధ్రపత్రిక", మద్రాసు.

నోటీసు

కర్నూలు డి॥ మునసపుకోర్టులో O. S. 7/43 I. A. 552/48

వాది:— అచ్యుత పెద్దపుల్లయ్య.

ప్రతివాది:— రత్నమ్మ గారి అంజనిగాడు.

ఈ నెంబరులో వాది పొందిన ఆయకపు పైలిమినరీ డిక్రీని అబ్యుట్యాటుచేసి ఫైనల్ డిక్రీ చేయమని పెట్టిన పై అర్జీపైన ప్రతివాదికి 20-12-48 తేదీ నోటీసు వాయిదా వేశినారు. ఆ వాయిదా దినం పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణ మన్వీచేసుకొనవచ్చును.

యం. పార్థసారథి మొదలియారు, వాది వకీలు.

పెండరు నోటీసు

1-1-44 మొదలు 31-12-44 వరకు 12 నెలలు యింజిన్ బూడిద, కాలిన బొగ్గులు పెండరు నోటీసు.

ఎస్. ఐ. రైల్వే, మీటర్ అండ్ బ్రాడ్ గేజ్ సెక్షనుల యింజిన్ బూడిద, కాలిన బొగ్గు 1-1-1944 మొదలు 31-12-44 వరకు 12 నెలలకు కొనుటకు సీలుచేసిన పెండరు తిరుచునాపల్లిలో ఎస్. ఐ. ఆర్. కంపెనీ లిమిటెడ్, డేంజంట్ అండ్ జనరల్ మేనేజరుగారిచే 5-1-44 బుధవారం ము॥ 11 గంటల వరకు తీసికొనబడును.

తిరుచునాపల్లి జంక్షన్ ఎస్. ఐ. ఆర్ కంపెనీ, లిమిటెడ్, చీఫ్ మెకానికల్ యింజినీరుగారిచేత సెట్టు 1 కి రు 2/-లు చెల్లించినచో (యీ సొమ్ము వాపసు చేయబడదు) పెండరు ఫారములు కాంట్రాక్టు షరతులు వగైరాలతో సప్లయిచేయబడును.

సౌత్ యిండియన్ రైల్వే కంపెనీ, లి॥ (ఇంగ్లాండులో ఇన్ కార్పొరేటు కాబడినది)

తోట విత్తనములు

12 ప్యాకెట్లు పూలబిత్తనాలు	రు. 1-8-
,, ,, ఇంగ్లీషు కూరబిత్తనములు	రు. 3-0-
,, ,, యిండియన్ కూరబిత్తనములు	రు. 1-8-
,, కాలాలు పండ్ల చెట్లబిత్తనములు ...	రు. 6-0-
,, రకాల రోజాపూల విత్తనములు ...	రు. 6-0-
,, రకాల గ్రీటనులు	రు. 6-0-

ఎం. దేవప్ప అండ్ సన్, డిస్టిక్టు, బెంగుళూరు సిటీ.

అశోకా - వీట్

స్త్రీల జననేంద్రియాలకి అమోఘంగానుణాన్నిచ్చు ఈదివ్యౌషధము అమూలమైన ఓషధులచే తయారు చేయబడినది. గర్భస్రావం స్త్రీల గ్రంథుల బలహీనతను పోగొట్టుటలో మిక్కిలి ప్రశస్తమైనది. ఋతువ్యాధులకు బాగుగా పనిచేయును. గర్భాశయరోగాలకు ఔషధరాజము. (8)

RAYMANN LABORATORIES, Post Box No. 12210 - Calcutta

హోల్‌డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

"పి ఎస్ జి" చెఱకు మిల్లును



అమర్చుకొని ... చెఱకుగడలనుండి రసమునంతయు పిండుకొనుడు

'పి ఎస్ జి' చెఱకుమిల్లులు దృఢముగా నిర్మింపబడినవి. బాగా పనిచేయును.

పశువులతో గాని బెల్టులో గాని పనిచేయించవచ్చును.

వివరములకు:

పి. ఎస్. జి. సి. ఐ. ఇంస్టిట్యూట్, కోయంబత్తూరు.

గంటలపంచాంగం

స్వభాను వత్సర మార్గశీర్ష శు॥ పూర్ణిమ 1943 సం॥ డిసెంబరు 11 శనివారం

శ॥ పూ॥ రా॥ 10 17 లో సా॥ 6.20 వర్జ్యం ఉ॥ 10-9 ల 11-47 కు.

బ॥ ప్రథమ డిసెంబరు 12 ఆదివారం

ఆ॥ ప్ర॥ రా॥ 10-58 మృ॥ రా॥ 7-23 వర్జ్యం రా॥ 4-24 ల 6 6.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ చతుర్దశి శుక్రవారము

రైతుల మొర

రైతులనుండి ధాన్యపు కొనుగోళ్లి విషయమున అధికారులనుసరించుచున్న నిర్బంధ పద్ధతుల గురించి, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము కరపత్రము నిన్న శ్రీ భారతీ దేశరంగా ప్రభృతులు ప్రభుత్వమునకు సమర్పించిన విజ్ఞప్తియందు ముఖ్యముగ రెండు విషయముల గురించి అధికారులు సాను భూతితో నాలోచింపవలసియున్నది. వానిలో మొదటిది, అధికారులు డిపెన్సు సంబంధసంక్రింద, రైతునుండి ధాన్యమును నిర్బంధముగ స్వాధీనపరచుకొనునపుడు చెల్లించు ధరలకు సంబంధించినది. ప్రభుత్వము వారిపుడు ధాన్యమునకు బస్తా 1-కి రు 10-6-0 లు చెల్లింపవలెనని నిర్ణయించియుండిరి. రైతులవ్యవసాయపు ఖర్చులను, జీవితపు వ్యయములను గమనించినయెడల నీధర గిట్టుబాటు గాదనియు, బస్తా ధరను కనీసము రు 1-కి ల కైన హెచ్చింపవలెననియు రైతులు గోరుచున్నారు. గత రెండు వత్సరములలో ఎరువుల ధర నాల్గురెట్లును, ఇనుమువైరు పనిముట్ల ధర అయిదురెట్లును, పశువుల ధరలు మూడురెట్లును హెచ్చినవి. ప్రభుత్వమువారు ధాన్యమునకు నిర్ణయించిన కంట్రోలు ధర పినుకటికంటె రెట్టింపైనను లేదు అందుచే, ధాన్యపు రేటులు హెచ్చింపవలెనని కోరుట యే మాత్రము అన్యాయముగాదని అంగీకరింపవలసియున్నది. కాని ప్రభుత్వమువారు, ఒక్క రైతులయొక్కయే గాక, అసంఖ్యాకులగు ఇతర ప్రజలయొక్క స్థితినిగూడ జూడవలసి యున్నది. ప్రజా సామాన్యపు ఆదాయము ఇంత మాత్రము గూడ హెచ్చలేదు. ఆహారపదార్థములధరలును విపరీతముగ హెచ్చుచో ప్రజల జీవితము దుర్భరమగును కనుక ప్రభుత్వమువారి ధరల నిర్ణయమున ఒకవైపున రైతులకును మరియొక వైపున ప్రజలకును గూడ కష్టముగ నుండని మధ్యమార్గమును అనుసరింపవలసి యున్నది.

కాని, ధాన్యపు కొనుగోలు రేటును రు 10-6-0 నుండి రు 12 లకు పెంచవలెనని రైతులు గోరవపుడు, ప్రజా బాహుళ్యము బియ్యముకొరకు చెల్లించు ధరను హెచ్చింపవలెనను ఉద్దేశము వారికేమాత్రము గాని ఉన్నటుల కనుపింపదు. బియ్యపు విక్రయపు ధరను హెచ్చింపకుండగనే, రైతున కిప్పటికంటె న్యాయమగు వెల యొసగుట కష్టము గాదు. ప్రభుత్వమువారు ప్రస్తుతము రైతునుండి కొనుధాన్యమునకు చెల్లించు వెలకును మిల్లులనుండి కొను బియ్యమునకొసగు వెలకును రు 2 ల వ్యత్యాసము తేలుచున్నది. సాధారణముగ మిల్లులయందు, ధాన్యము మర ఆడి బియ్యముచేసి యిచ్చుటకు బస్తా 1-కి అను లేక ఎనిమిది అణాలు మాత్రమే చార్జి చేయుచుందురు. కనుక బస్తా ధాన్యమునకును, అవి మరఆడగా వచ్చు బియ్యమునకును, వెలయందు రి అణాలకంటె, న్యాయముగ, ఎక్కువ వ్యత్యాసముండనక్కరలేదు అందుచే, బియ్యమున కదనముగ నొసగుచున్న రు 2 ల వెలలో ఎనిమిది అణాలు మిల్లు ఖర్చుక్రింద మినహాయించినను, బస్తా 1-కి రు 1-8-0 చొప్పున రైతు ధాన్యమునకు హెచ్చు వెల నొసగవచ్చునని రైతులు దెలుపుచున్నారు. ఇది న్యాయముగాదని యెవరనగలరు! ఇట్టిస్థితిలో అడ్వైజరు, ప్రస్తుతము నిర్ణయింపబడిన రేటును సంవత్సరమువరకు మార్చుటకు వీలులేదని నిరాకరించుట రైతులకు చాలా ఆశాభంగము గల్గించుటనిశ్చయము.

వీలగుచో రైతులే బియ్యమున సప్లయిచేసి, ఆ లాభమును పొందవచ్చునని అధికారులు వాదించవచ్చును. మిల్లు యజమానులకట్టడి వలనను, ఈ యుత్తరువు కేవలవ్యర్థతాత్మకముగ నొసర్పబడుచున్నదని రైతుల మొర ప్రస్తుతము మిల్లుయజమానులే ధాన్యము కొని అధికారులకు బియ్యము సప్లయి చేయుచో, బస్తా 1-కి రు 2 లు లభించుచున్నది. అధికారులకు బియ్యము రూపమున విక్రయింపదలచిన రైతులకు ధాన్యమును మర ఆడి ఇచ్చుచో ఎనిమిది అణాల కంటె ఎక్కువ లభింపదు. అందుచే కొన్ని ప్రాంతములలో మిల్లుయజమానులు రైతు ధాన్యమును మర ఆడి ఇచ్చుటకు నిరాకరించుచుండిరని రైతుసంఘమువారు దెలుపుచున్నారు. ఈ కట్టడివలన—స్వంతమిల్లులున్న పెద్దరైతులు కొందరుదప్ప—రైతుజన బాహుళ్యము ప్రభుత్వమువారొసగిన సౌకర్యము నుపయోగించుకొనజాలకున్నది. ప్రభుత్వమువారు, బస్తా 1 కి రు 2 ల లాభము నొసంగుటకు సిద్ధముగనున్నంతవరకు మిల్లు యజమానులే వైఖరి నేమాత్రము మార్చుకొనక్కరలేదు. ఇట్టిస్థితిలో, రైతులకు అన్యాయము జరుగకుండ చేయవలెనని, ప్రభుత్వమువారుద్దేశించునెడల రైతులు, అధికారులకు విక్రయించుటకు దెచ్చుధాన్యమును, మిల్లుయజమానులు సరసమగు రేటులకు మర ఆడి ఇవ్వవలెనని ఉత్తరువు చేయవలసి యున్నది.

రైతుసంఘమువారు సూచించిన రెండవ విషయము ధాన్యపు కొనుగోలు పద్ధతుల గురించి. కొనుగోలు అధికారులిపుడు, రైతు ఆవశ్యకతలనే మాత్రము గమనింపక, దిన్న రైతులు తిండికి నిత్తనములకును, వ్యవసాయపు ఖర్చులకును వుంచుకొనిన ధాన్యమును గూడ నిర్బంధముగ లాగుకొనుచుండిరను ఆరోపణలు ప్రబలముగ నున్నవి. ఇట్టి పద్ధతులను ప్రభుత్వమువారు ఆమోదించెదరని తలంపము. కాని ఈ విషయమున ప్రభుత్వమునుండి నిశ్చితమగు సూచన లెవ్వియు లేకపోవుటచే కొనుగోలు యధికారులు యథేచ్ఛగ వ్యవహరించుట కవకాశము గలదు. కనుక ప్రభుత్వమువారి ధాన్యపు 'కమాండీరింగు'నకు స్పష్టమగు నిబంధనలనేర్పరచి ప్రకటించుటుచితము. అందువలన, కొనుగోలు అధికారులకును రైతులకును అనవసరమగు అపోహలు సంఘర్షణలు చాలవరకు తప్పును. కొనుగోలు అధికారులు మిల్లు యజమానుల చేతులలో కీలుబొమ్మలుగ వ్యవహరించుట కిపుడు గల అవకాశములు గూడ చాలవరకు తగ్గును.

భారత ధర్మజ్యోతి మార్గదర్శకము

విక్రమార్క శకోత్సవంలో మున్షీ వుపన్యాసం

కాన్పూరు, డిశంబరు 9:— పారతంత్ర్యంలో మ్రగ్గుతూ, దాస్య శృంఖలాలలో బడి కొట్టుకొంటూన్న మనకు, విక్రమార్కుని సంస్మరణ విశిష్టమైన వుత్సాహాన్ని ఆకుంఠితమైన దేశభక్తిని రేకెత్తించుటమే గాక, పూర్వకందరాని జాత్యభిమానాన్ని గూడా పురిగొల్పుతుంది. ఆ మహారాజు పేరు తలచుకున్నంత మాత్రాన మనత్రరమైన గత చరిత్ర స్ఫురణవచ్చి మనతులకరింపు గలగటమేకాదు. భారతదేశ ఏ ఉత్తమ ధర్మానికి, ఏ ఉజ్జ్వల సందేశానికి ప్రశస్తిగాంచిందో, దాని కంతకూ విక్రమార్క శకం ప్రబల నిదర్శనమని మనం గర్వించవలసి వుంటుంది. ఏ మహోన్నతమైన చరిత్రను తలంచుకొనునం గర్విస్తున్నామో ఏ ఉత్తమసంస్కృతికోసం మనం తపిస్తున్నామో, ఏ ఉత్కృష్టమైన జాగరితకై మనం ఆహోరాత్రులు కలవరిస్తున్నామో, ఆ ఉత్తమ సంస్కృతిని, ఆ ఉత్కృష్ట జాగరితను, ఆ స్వతంత్రశక్తిని, ఆ రాజ్యనీతి ధురంధరతను మేలవించి, భారతజాతి అంతా ఒకటేననీ, భారతఖండమంతా ఏకఖండమనీ, తన ఏలుబడి జగత్తువకంతకూ చాటి మేటి చక్రవర్తియై విక్రమాదిత్యుడు మన ఎదుట వెలుగొందుచున్నాడు. అని శ్రీ కె. ఎం. మున్షీ గారు విక్రమద్వి సహస్రాబ్ద్యుత్సవముల ప్రారంభోపన్యాస సందర్భంగా చెప్పారు. కాన్పూరు హిందూమహాసభవారి యాజమాన్యాన ఈ మహోత్సవాలు జరుగుచున్నవి.

శ్రీ ఆణే, సావర్కర్, రాధాకృష్ణ పంతులు మున్నగువారలు సభకు సందేశాలు పంపారు.

భారత సంస్కృతి

హర్షధ్వానాలమధ్య శ్రీ మున్షీ గారు విక్రమార్క శకగుణ విశేషాలను 75 నిమిషాలపైగా హిందీభాషలో వివరిస్తూ ఇంకా ఇట్లా చెప్పారు:—

ఈ రెండు వేలేండ్లుగాను, భారత సంస్కృతి, భారతధర్మం, అనశ్వరమై నిలవకపోతే ఇకముందుగూడా అవిచ్ఛిన్నంగా నిలవగలదనటానికి సందేహంలేదు. కాలమే వాటి మహోత్కృష్టతకు అసమాన శక్తిని ఋజువు చేసింది. మానవకోటి, సమస్తలోకమూ సౌఖ్యసంతోషాలతోనూ శాంతి సౌభాగ్యాలతోనూ తులతూగాలంటే విక్రమార్కుడు ప్రసిద్ధిగాంచిన ఉదార ధర్మసూత్రాలు న్యాయమైన జీవితపథమూ పైకి రావాలి. విశ్వశ్రేయం ఎంతకాదన్నా, భారత ధర్మజ్యోతిచే ప్రపంచానికంతకూ మార్గదర్శక మైతీయుతుంది. భారతదేశంలోని వివిధప్రాంతాల భాషలు, ఆచారాలు, కులాలు వేరైనా అంతర్గతంగా వున్న సంస్కృతి, సంప్రదాయం ఏకత్వపీఠాన్నిటిని సన్నిహితం చేస్తోంది. దీనికి విక్రమార్క శకమే సాక్షియై దాస్యశృంఖలాల్లో మ్రగ్గియున్న మనకు నిస్పృహానాలోలగించి ఆశాజ్యోతిక తేజరిల్లుశోభిత సుశిక్షణతో మానవశక్తి ఎట్టి ఉత్తమపథాన్నుంటగలదో విక్రమార్క శకం మనకు బోధిస్తోంది. ఇదంతా ఒకకలగాభ్రమింపపనిలేదు ఒకనాటి కలలే మరొకనాడు నిజరూపాన్నిదాల్చేవి. ఇప్పుడు దూరంగా కనిపిస్తున్నాత్వరలోనే-మన దేశంలో మన ప్రభుత్వ నిలనిల్లే ముహూర్తం రాకపోదనీ, అప్పుడు విక్రమార్కునినాటి ఉదారబుద్ధిని, ధర్మశక్తిని మనం ప్రదర్శించే అవకాశం లభించగలదనీ ఆశిస్తున్నాను.

చాంగ్టే తిరిగి చైనాసేన వశమైనది

చుంకింగు, డిసెంబరు 8:— మధ్యచైనాలో హూనాను పరగణాలోని ప్రధాన పట్టణమగు చాంగ్టే చైనాసేనలు వారంరోజులక్రింద ఖాళీచేసెను. యిప్పుడా 6 రోజులు చైనాసేనలు పోరాడిన పిమ్మట నగరమును ఖాళీచేసెను. కాని నేడు తిరిగి ఆ పట్టణమును చైనాసేనలు పట్టుకొన్నదని చైనాప్రభుత్వం ప్రకటించింది.

ఈ ప్రాంతంలో అనేక ప్రదేశాలలో ఇంకా పోరాటం జరుగుతోంది. జపానువారు చాంగ్టే నగరాన్ని తమ వశంలో 5 రోజులు ఉంచుకోగల్గిరి.

ఈ పోరాటంలో జపానుసేనకు చాలా జననష్టం కలిగింది నగరంలోని దుర్గములు, రక్షణస్థానములు భస్మంచేయబడెను.

దక్షిణ హూనాను పరగణాలో జపానువారికి బలమైన స్థావరంగా ఉంటున్న సిన్యాంగు పట్టణముయొక్క ఉత్తర దక్షిణ పరిసర ప్రదేశాలలోనికి చైనాసేనలు ఆదివారం ఉదయం చొచ్చుకొనిపోయెను. ఆచట పీఠములలో ఉభయసేనలు కలియబడి పోరాడినవి.

ఇటీవలగద్ద చైనాసేనలు తిరిగి ఎదురుదాడి సాగించుచున్నవి. పోరాటం జరుగుచున్నది. ఇది యాంగ్లేనరికి ఉత్తరంగా.

ఇండియాకు ధాన్యం సరఫరా

కామన్సుసభలో ప్రశ్నలు

వెస్టుమినిస్టరు, డిశంబరు 9:— ఇండియా విషయమై అడిగిన ప్రశ్నలకు నేడు కామన్సుసభలో ఎమెరీగారు వ్రాతపూర్వకమగు ప్రత్యుత్తరము లొసంగిరి కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడగు మేజర్ లయనోగా రిట్లడిగిరి:

మూడు భారతదేశములో ఆహారధాన్యముల కొరత యేర్పడనున్నది. ఈ ధాన్యమునంతటిని బ్రిటను పంపవలసి వచ్చుచో రవాణా సౌలభ్యానికి హఠాత్తుగా యెక్కువ భారము కలుగును. ఈ కారణములచే బ్రిటిషు కామన్ వెల్తులో నున్న ట్టియా, వెలసున్నట్టియా పరిసర దేశములు యెక్కువ ఆహారపదార్థములను పంపించి, పరపమైనధరలకు తమకు అమ్మవలెనని ఇండియా ప్రభుత్వమువారు కోరిరా? అవసర సమయములలో వినియోగించుటకుగాను ఈ ధాన్యమును కొనినిలువ చేయు బాధ్యత భారత ప్రభుత్వముపై కుండవలెను. ఇందుకుగాను యెక్కువ ధరవారు కావలసిన యెడల భారతప్రభుత్వమువారు పంపనిద్ధముగా నున్నారా?

ఎమెరీగారు: సాధారణముగా భారతదేశమునకు ఆహారపదార్థములను సరఫరాచేయు పరిసర దేశము లిప్పుడు శత్రువుల కాక్రమన నున్నవి. భారతమహాసముద్రమునందలి యితర దేశములలో చాలాభాగము ఈ దిగుమతులు లేకపోవుటవల్ల భారతదేశమువలెనే కష్టపడుచున్నవి. కనుక పృచ్ఛకుడు సంకల్పించిన యేర్పాట్లుచేయ వీలగునని తోచదు.

అదనపు పన్నులు - జరిమానాలు

సారెన్సను: గత 18 మాసములలో ఎన్ని పట్టణములలో, యెన్ని పల్లెలలో అదనపు పన్నులను, సమష్టి జరిమానాలను విధించిరి? ఎంత మొత్తము విధించిరి? ఎంత వసూలయ్యెను.

ఎమెరీ: గత ఆగస్టు 31 తేదీ వరకు మాత్రమే నాకు లెక్కలు చేరినవి. అప్పటివరకు 1566 పట్టణములలోను, గ్రామములలోను యిట్టి పన్నులు, జరిమానాలు విధింపబడెను మొత్తము రూ 90 లక్షల జరిమానాలు విధింపబడెను. అందులో రూ 78½ లక్షలు వసూలయ్యెను.

క్రివోగ్రాదుకు 17 మైళ్లలో రష్యనుసేన

కీవుకుపోయే రస్తాలవద్ద జర్మనుల తీవ్రయుద్ధం

మాస్కో, డిసెంబరు 9:— నేడు దక్షిణముండియు జర్మనులు పెద్ద పెద్ద టాంకుదళములతో కీవు నగరమునకు పోయే రస్తాలవద్ది చేర్నియాఖోవుపట్టణంపై తీవ్రంగా యుద్ధం చేయుచున్నారు. ఇచట యుద్ధం అంతకంతకు ఉగ్రమగుచున్నది. ఈ ఒక్క రంగంలోనే 600 టాంకులతో జర్మనులు యుద్ధంచేస్తున్నారు. జర్మనులు యిరువైపులనుండి ఎదురుదాడి సాగించి కొంతవరకు ముందుకువచ్చుకొని రాగల్గిరి. కాని, రష్యనులు తీవ్రంగా ఎక్కడనూ భేదించలేదు. కీవునగరానికి పడమరగా యీవిధంగా జర్మనులు బ్రహ్మాండమైన యుద్ధంచేసి కీవునగరానికి (శీతకాలం ముదిరి యుద్ధానికి అటంకాలు రాకపూర్వమే) చేరవలెనని సంకల్పంతో ఉన్నారు. కాని జర్మనుల ఈ ఎదురుదాడిలో చాలా నష్టపడుచున్నారు.

నీప్రోపెట్రోవ్స్కుకు వైరృతిగా నేడు ఊత్తూ మంచుగడ్డతో కప్పబడియున్నది.

జ్మా మెంకా నుంచి దక్షిణము నల్లసముద్రతీరపు రేవు అను నికోపోలు వరకు 150 మైళ్ల పొడవున విస్తరించియున్న యుద్ధరంగంలో రష్యనుసేనలు విజృంభించుచున్నవి ముఖ్యంగా క్రేమెంచెగ్గునున్న క్రివాయిరోగునున్న మధ్యనున్న రైల్వేజంక్షన్ అను క్రివోగ్రాదుమీదకు రష్యనుసేన దండెత్తి పోవుచున్నది. త్రోవలోనున్న (1) నోవాయా ప్రాగా (2) పారోవ్కా అను పట్టణములను రష్యనులాక్రమించారు. అందువల్ల ఇప్పుడు రష్యనుసేన క్రివోగ్రాదుకు 17 మైళ్లదూరంలో ఉంది. ఈ రైలుమార్గమునకు అడ్డంగా రష్యను సేనలు పోయి ఆక్రమించి ఆ రైలు మార్గాన్ని అడ్డగించుటవల్ల జర్మనులు నలువైపుల రష్యనులచే ఆరికట్టబడినట్లగును.

నీప్రోపెట్రోవ్స్కుకు వైరృతిగా పెకుక్ జర్మనుస్థావరములను రష్యనులు ఆక్రమించారు. 600 మంది జర్మనులు హతులైనారు.

నీపరువది వలయంలో (1) చెర్కాసీ వైపున ఒక రష్యనుసైన్యం పోతున్నది. ఇంకా 25 మైళ్లలో ఉంది. (2) జ్మా మెంకా మీదకు (3) క్రివోగ్రాదు వైపున (4) క్రివాయిరోగ్ వైపుకు (5) నికోపోలు వైపున రష్యనుసేనలు 5 ముఖాలుగా దండయాత్ర సాగిస్తున్నాయి.

డిసెంబరు 8 వ తేదీని అన్నిరంగాలలోను 78 జర్మనుటాంకులును, 83 జర్మను విమానములన్నూ నాశనమైనవి.

భూఖండంలో ఆశ్రయాలు లేనిదే

జపానును గెల్వలేమని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన

పెరల్ హార్బరు, డిశంబరు 9:— జపానును నౌకాయుద్ధంలో ఓడించినంత మాత్రాన విజయం సాధించినట్లు కాదనీ, భూఖండంపై ఆశ్రయాలుంటేనే దప్ప ఆశయసిద్ధి చేకూరదనీ, ఆశ్రయములంటే భూఖండంలోనివే ఆశ్రయములనీ, అడ్మిరల్ నిమిట్జు (పసిఫిక్ రంగంలో అమెరికన నౌకాదళాధిపతి) నేడు ప్రకటించాడు.

బల్గేరియాలో ప్రభుత్వం హడావిడి

లండన్, డిసెంబరు 9:— దేశీయ, విదేశాంగ నీతిసంబంధమైన ముఖ్య సమస్యలను చర్చించే నిమిత్తం బల్గేరియా ప్రభుత్వం రాత్రి అత్యవసర సమావేశం జరిపి, పలువురు ప్రముఖ రాజకీయవాదులతో చర్చించిందని హంగరీవార్తాసంస్థ ప్రకటన ద్వారా తెలియవచ్చింది. బల్గేరియా పార్లమెంటులోని మెజారిటీ పార్టీ సమావేశంకూడా జరిగిందట.

బాల్టిక్ కోస్తాలో జర్మనుసేనల ఖాళీ

స్టాక్‌హోమ్, డిశంబరు 8:— మెమెల్ నుంచి టాల్లీన్ వరకు దాదాపు ఒకమైలుంబావు వెడల్పున బాల్టిక్ కోస్తాలో చోటువిడిచి జర్మనులు మరలిపోతున్నరని వర్తమానంవచ్చింది. మిత్రరాజ్య దండయాత్రను ఎదుర్కొనే నిమిత్తం ముందస్తుక్రింద ఈ విధంగా శత్రువు చేస్తున్నాడని అనుకుంటున్నారు.

ఇండియాకు అట్లాంటిక్ ఛార్టరు

సంఘటనవల్ల రాష్ట్రీయ స్వపరిపాలనా విధానము భగ్నమయ్యెనని యెంతమాత్రము కలపరాదు.

క్రీప్సు సూచనలు

బ్రిటను యెంత స్వతంత్రముగానున్నదో భారతదేశముగూడ అంత స్వతంత్రముగా నుండుట మన అభీష్టమని క్రీప్సు రాయబారమునకు పూర్వము, అనంతరముగూడ మేము స్పష్టముగా చెప్పియుంటిమి కనుక విధానము గాని, బిటిషు కామన్ వెల్తులో సమాన భాగస్వామిగా నుండుట భారతదేశమునకే శ్రేయస్కరమైనదనీ, యుద్ధానంతరము భారతీయులందరు ఒకటై ఒక రాజ్యాంగవిధానము నేర్పరుచుకొన్న మీదట యిష్టమువచ్చుచో విడిపోవుటకు మనము అభ్యంతరము చెప్పము. భారతదేశము తనకాళ్లపై నిలువవలసినచో భావి భారత రాజ్యాంగ స్వరూపము విషయమై అందరు ఏకాభిప్రాయమునకు వచ్చుట అత్యావశ్యకమని మేము గా చెప్పనవసరములేదు. భారతదేశమును అరాజకము పాలుచేయుటకు గాక, అంతఃకలహముల పాలు చేయుటకును మన మెంతమాత్రము సిద్ధముగాలేము. ప్రపంచాభిప్రాయము గూడ యిట్టిపని కెంతమాత్రమును అంగీకరింపదు. భారతదేశములో అత్యధిక భాగము అంగీకరించు రాజ్యాంగ విధానము ఏదో ఒక రాష్ట్రమునకుగాని, ముఖ్యముగా మహమ్మదీయులు హెచ్చుగానున్న ప్రాంతములకు అంగీకారము కాకపోయెడల, అధిక సంఖ్యాకులుగాని, అల్పసంఖ్యాకులుగాని విడివిడిగా స్వాతంత్ర్యము పొందుటకు అడ్డు తగులమని గూడ మేము ఈ సందర్భమున చెప్పియుంటిమి. భారతదేశము భిన్న భిన్న ఖండములు కావలెనను ఉద్దేశ్యముతో మేము మాట్లు చెప్పియుండలేదు. ఇచ్చి పుచ్చుకొను పద్ధతిపై ఒడంబడిక చేసికొనుటవల్లను భారతదేశమునందలి ముఖ్యపార్టీలు రాజీపడుటవల్లను మాత్రమే అందరికి అంగీకారమైనట్టియు స్థిరమైనట్టి స్కీము తయారుకాగలదను వుద్దేశ్యముతో యిట్లు చెప్పితిమి.

అట్లాంటిక్ ఛార్టరు

మేము చేసిన ప్రతిపాదనయందును అట్లాంటిక్ ఛార్టరు సిద్ధాంతములనే కొనసాగించుచున్నాము. అట్లాంటిక్ ఛార్టరువంటి ప్రకటన చేయబడునని ముందే మేము మూహించితిమి. అట్లాంటిక్ ఛార్టరును భారతదేశమునకు వర్తింపజేయు నుద్దేశ్యము మనకులేదను కట్టుకథను యెందుకు ప్రచారము చేయుచున్నారో నాకు అర్థమగుటలేదు. చర్చిల్ రూజ్‌వెల్టు సమావేశమునకు చాలాకాలము పూర్వమే దానిని భారతదేశములో అమలుపరుచు ప్రచారంప్రారంభించియుంటిమి. 18 మాసముల క్రిందట సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు భారతీయులకు వివరించిన ప్రకటన అట్లాంటికు ఛార్టరును భారతదేశమునకు పూర్తిగా వర్తింపజేయునదై యున్నది. అంతకంటె పూర్తిగా వర్తింపజేయు ప్రకటనను మరి యొకదాని నూహించుట శక్యముకాదు. నూటలలో కొద్దిమార్పులు చేయుచో సర్ స్టాఫర్డు క్రిప్సుగారు చేసిన ప్రకటనను నాజీల పట్టునుండి విడిపింపబడు ఐరోపాదేశములకు వైతము వర్తింప జేయవచ్చును.

"ఇండియాకు కెనడా సహాయం వద్దు"

కనడాకు బ్రిటిషుప్రభుత్వ సమాధానం

అమెరికన్ పత్రిక పి. యం. వెలిపిన కథనం

న్యూయార్కు, డిసెంబరు 9:— "తిండిలేక మలమల మాడుతున్న భారతదేశానికి, గోధుమలిస్తానంటే బ్రిటను వద్దన్నది" అనే పెద్ద శీర్షికక్రింద పి. ఎం. అనే పత్రిక రెండు పేజీల వివరాలను ప్రకటించింది.

"కెనడా ప్రభుత్వం ఒకలక్ష టన్నుల గోధుమలను భారతదేశానికి ఎగుమతి చేయడానికి సిద్ధమైనది. కాని లెపాల్టు ఎమెరీ (భారత కార్యదర్శి) వద్దన్నాడు" అని దీని సారాంశం.

ఈ వ్యాసాన్ని వాషింగటను నందలి విలేఖరియగు స్టోన్ గారు వ్రాశారు.

వాషింగటనులోని అధికారులనూ, అమెరికాయందలి ఇతరప్రముఖులనూ కలసి సంప్రదించిన తరువాతనే తానీ విషయాలను వెల్లడిస్తున్నానని స్టోన్ గారు వ్రాశారు. ఇండియా యొక్క ఆహారపరిస్థితులను, మిత్రదేశములకు గల నౌకాసమృద్ధిని, ఇండియాలో క్షామ పరిస్థితులను అమెరికా కార్మిక సంఘాల వైఖరినీ గూడ స్టోన్ గారీ వ్యాసాలలో వివరంగా చర్చించారు.

ఇండియా ఆఫీసు వ్యాఖ్య

పై వ్యాసంమీద ఇండియా ఆఫీసు ఇలా వ్యాఖ్యానంచేసింది:

"ఇండియాకు ఆహారధాన్యాలను పంపుటకు సరఫరా నౌకల సౌకర్యం లేదు అని అమెరికాగారు నవంబరు 11 తేదీన ప్రకటించినారు. బ్రిటిషు వైఖరి ఆ సమాధానమీదే ఆధారపడివుంది. ఆస్ట్రేలియానుంచి కనడానుంచి ఇండియాకు పంపుటకు పట్టుబ్యవధిలో సగంవ్యవధిలోనే ఇండియాకు గోధుమలను పంపవచ్చును. అందువల్ల నౌకాబోటులకూడా కలిసివస్తుంది. ఇందువల్ల కనడావారొసగవలచిన సహాయమును నిరాకరించక తప్పదు. అని అమెరికాగారు చెప్పినారు.

కంట్రోలుదరవెరుగదు

మదరాసు, డిసెంబరు 10:— ఆంధ్రరాష్ట్ర రయితుసంఘం తరఫున అడ్వైజరు రామమూర్తిగారివద్దకు రాయబారం వెడలినవారికి, వారు ధాన్యం కొనుగోలుధర ఏడాది వరకు పెంచబడదని బదులుచెప్పినట్లు తెలియుచున్నది.

వారే అడ్వయిజరు హుడుగారి వద్దకు రాయబారం వెడలినపుడు డిటెన్యూలందరిని విడిచి న్యాయవిచారణ చేయించమని కోరినట్లు తెలుపుచున్నారు.

ఆంధ్రమహాసభ

ఆంధ్రమహాసభ కార్యవర్గం వుడ్‌లాండ్సులో 12 వ తేదీ సమావేశమౌతుంది. బల్గారి తీర్మానాల వివరణ నిమిత్తం గవర్నరు దగ్గరకు 18 వ తేదీన రాయబారం వెడతారు. ఈ సందర్భంలో సర్ విజయగారు కాశీనుంచి నిన్న మద్రాసువచ్చారు.

ప్యాకింగు కేసులు

మా రంపపుమిల్లులో ప్యాకింగు కేసులను బారీగా తయారుచేయ ప్రారంభించినాము వలయువారికి పూర్తి వివరములు పంపబడును. జాబులు యింగ్లీషులో వ్రాయగోరెదము.

ANTONY J. MOOKEN, Mooken's Mills, TRICHUR.

కావలెను

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సమర్థులై, ఇంగ్లీషుకూడా బాగుగా వచ్చిన సబ్ యెడిటర్లు, తెలుగు, ఇంగ్లీషు కంపాజిటర్లు కావలెను. త్వరపడుడు. వివరములకు:

"THE MEEZAN" Khusru Manzil, Lakdika Pool, Hyderabad Dn.

ఇండియన్ బ్యాంకు లి॥

నోటీసు

1944 జనవరి 1 వ తేదీనుండి నేపాల్ బ్యాంకు అకౌంట్లమీద సాలుకు సూటికి 2 (రెండు) కు వడ్డీ తగ్గింపబడును. వారమునకు విత్‌డ్రాయల్సు రు 250/- ల నుండి రు 350/- లకు హెచ్చింపబడును.

మద్రాసు, 10-12-43. | ఎస్. గోపాలయ్యర్, కార్యదర్శి.

శావలెను

నాణ్యమైన సిగరెట్లు, గొట్టం పొగాకు ప్రతిపట్టణము, బస్తీలోను ఏజంట్లు కావలెను. ఏజన్సీమరతులకు వ్రాసుకొనుడు. The Federal (India) Cig. Mfg. Co., (A.P.M) Lahore. F-2(2-85)

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

రోజంతా హాయిగా వుండటానికి

మేల్కొనండి.....తొట్టిలో కూర్చుని ఆ పంపు నీటి తుంపరలలో స్నానంచేస్తూ కూని రాగాలు తీయండి. ప్రొద్దున్నే లేచి చేయాలనిపించేది ఇదేగా?

అపుడు

బోస్ఫా టీ-రోజ్ సబ్బు వాడండి

చల్లని దాని నురుగు శరీరానికి ఉత్సాహము కలుగజేయును. మనోహరమైనదాని సువాసన హాయిదనము కలిగించును.

బొంబాయి సోప్ ఫ్యాక్టరీ స్థాపితం 1904

ఏజంటు: దారా పి. మోస్, 48 బందరు వీధి, జి. టి. మద్రాసు.

"లివరైట్"

పిల్లల కడుపులో బల్లవ్రాదికి



కత్తిపోట్లవలె నొప్పులు

ఏవని చేయుటకును అశక్తతను కలిగించి రాత్రిళ్లు నిద్రపట్టనీయక బాధించి కత్తిపోట్లవలె బాధను కలిగించు ఆ నొప్పులకు లిటిల్స్ ఓరియంటల్ బామును వాడినంతనే అవి మాయమగును.

తలనొప్పి, నడుమునొప్పి, చెవిపోటు, పండ్లపోటు, కీళ్లనొప్పులు మొదలైనవి, యీ దివ్యౌషధముతో నివారణ కాగలవు. ఈ ఔషధము అద్వితీయమైనది. ఒకమారు ఉపయోగించిన ఎల్లకాలము ఉపయోగించుట కుత్సహించెదరు. No. 1

లిటిల్స్ ఓరియంటల్ బామ్

బిడ్డలకు శ్రేష్ఠమైన ఆహారాన్ని యిప్పటికీ చౌకధరకు మీరు కొనవచ్చును

Sunshine Glaxo

ఉష్ణదేశాలలోని బిడ్డలకు సన్‌షైన్ గ్లాక్సో నుండి ఆహారము. పిల్లలు పుష్టిగలవారై బలిష్ఠులగుదురు. పాలు, పండ్ల రూపమున ఏమి అక్కర్లేదు. నీళ్లలో ఒక్కటిగా మరో తయారు చేయవచ్చు. మీబిడ్డ గ్లాక్సోతో పెరుగును.

అన్ని పాలులలో దొరుకును.

GZ.



కాలము, ప్రవాహము ఎవరికోసం ఆగవు

జీవితబీమాలో, కాలం గడిచిందంటే రూపాయలు, ఆణాలు, పైసలు సమానమని అర్థం. మీరు యౌవనవంతులుగా వుండి జేబులో డబ్బు ఆడేటప్పుడే జీవితబీమా చేసికొనవలసిన సమయం. నేడే యూనియన్ లైఫ్‌తో పరిచయం చేసుకోండి!

యూనియన్ జీవితపాలసీ కొనడానికి తీసుకుని మీ భుజాలమీది భారం తగ్గించుకొనండి. మా ప్రతినిధి మిమ్మల్ని సందర్శించి మీకు కావలసిన భోగట్టాను సంతోషపూర్వకముగా తెలుపుతారు.

జే. ఎం. అఖానేగారు, మేనేజింగు డైరెక్టరు.

యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(సామాన్యులకు సామాన్యమానవులకు అక్కరకు వచ్చు కంపెనీ)

హెడ్ ఆఫీసు: థార్టు, బాంబాయి.

బ్రాంచీలు: సూరత్, బరోడా, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వాడ్, కొల్హాపూర్, నాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అంబోతి, జాంషెడ్‌పూర్. ఇండియా. సిలోను, బ్రిటిష్ యీస్టు ఆఫ్రికా అంతటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియం లేకుండ, శత్రువస్థలనుండి రక్షణయొసంగును. మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, ఆర్గనైజర్లు కావలెను.

బ్రాంచి శెక్రటరీకి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

౨, ఆర్మీనియన్ వీధి, పై.ఎం.ఐ.ఏ. బిల్డింగు, : : : : మద్రాసు.

వ.గో. వరిలో జొన్నలు, కాయధాన్యాల నిలువ

ధాన్యపు వర్తకుల ఆందోళన

బెజవాడ, డిశంబరు 8:—

పశ్చిమ గోదావరిజిల్లా ధాన్యపు వర్తకులు నేడు నిడదవోలులో సభ గావించి, జిల్లాలో జొన్నలు, కాయధాన్యములు కొరవగా నున్నవని జిల్లాఅధికారులు గావించిన ప్రకటనకు అనుగుణ్యం చెలిబుచ్చిరి. ఎగుమతిపర్మిట్లను నిరాకరించుటవల్ల వర్తకులవద్దను, రయితులవద్దను చాలా ధాన్యము నిలువయుండి చెడిపోవుచున్నదనియు ఇందువల్ల యితరప్రాంతములలో ఆహారధాన్యములకొరత యేర్పడుచున్నదనియు సభవారు అభిప్రాయపడిరి.

సభలో ధాన్యపు వర్తకులసంఘ మొకటి యేర్పరుపబడెను. ఈ సంఘము ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సుకు అనుబంధముగా నుండును. క్రొత్త జొన్నలు, కాయధాన్యములు వచ్చినయెడల ప్రాతపరుకు అమ్మకపోయి గనుక, అంతకు పూర్వమే ఎగుమతి పర్మిట్లు పొందుటకు ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సుతో కలసి ఈ సంఘము గట్టి ప్రయత్నములు గావించును.

ఖద్దరు స్వయంపోషణ విధానము

రాజమహేంద్రవర గ్రామ సేవాసంఘమువారి కృషి

రాజమహేంద్రవరము, డిశంబరు 7:—

రాజమహేంద్రవర గ్రామ సేవాసంఘమువారు ఖద్దరు స్వయంపోషణ విధాన ప్రచారమును రెండు సంవత్సరముల క్రిందట ప్రారంభించిరి. వీరి ప్రచారఫలితముగా 1943 సంవత్సరము అక్టోబరు ఆఖరుకు రాజమహేంద్రవర సమీపమునున్న 12 గ్రామములలో 260 కుటుంబములవారు 5741 గజముల ఖద్దరునుడ్డను తయారుచేసిరి. ఈ సంఘ అధ్యక్షులగు శ్రీ ముదుంబై వెంకటరంగయ్య, ఆహారాచార్యులవారు ఈ విషయమై ఎక్కువగా శ్రద్ధవహించి పనిచేయుచున్నారు.

కీ॥ శే॥ విద్వాన్ శ్రీ మోదుమూడి రామరాయకవి

అవనిగడ్డ, డిసెంబరు 8:—

విద్వాన్ శ్రీ మోదుమూడి రామారావుగారు నేడు కృష్ణాజిల్లా దివితాలూకా మోదుమూడి గ్రామములో తమ స్వగృహమందు కాలధర్మము చేసిరి.

గుంటూరువర్తకుల విజ్ఞప్తి

1 వ పేజి తరువాయి

పానసిషేధ విధానాన్ని అమలు జరుపుటలో అమ్మకంపన్ను విధింపబడెననియు, మద్యపాన నిషేధాన్ని ప్రభుత్వం వారు రద్దుచేసి అమ్మకపుపన్నులేటును హెచ్చించడం చాలా విపరీతంగా నున్నదనియు, ప్రభుత్వమువారు ఈ విషయమై పునరాలోచన యొనర్చి మద్యపాన నిషేధవిధానాన్ని అమలు జరుపవలెననియు లేకున్న అమ్మకంపన్నును తీసివేయవలయుననియు సంఘం వారు కోరిరి.

ఈ జిల్లా మిరపకాయలు పొగాకుపంటలకు ప్రాముఖ్యత చెందినదనియు, వీటి ఎగుమతుల విషయమై కంట్రోలు యుండకూడదనియు వర్తక సంఘంవారు కోరిరి.

జిల్లాలోని ఖనిజసంపద విషయమై ప్రత్యేక పరిశీలనమొనర్చ ప్రభుత్వంవారు ప్రత్యేకోద్యోగిని నియమించినందులకు సంఘంవారు కృతజ్ఞత తెలిపిరి.

అడ్వొకేటు వ్రత్యుత్తరము

ఈ విజ్ఞప్తికి ప్రత్యుత్తర మిచ్చుచు అడ్వొకేటు రామమూర్తిగారు ఇట్లు చెప్పిరి:-

బొగ్గు సప్లయి విషయమున చిక్కు ఏర్పడునని యెంతమాత్రమును తలవనక్కరలేదు. ఇండియా నుండి బొగ్గు ఎగుమతులు పూర్తిగ నిషేధింపబడును. అంతేకాకుండ బీహారు బొగ్గుగనులలో బొగ్గు ఉత్పత్తిని అధికము చేయుటకై గట్టి ప్రయత్నములు జరుగుచున్నవి. పర్మిట్లు ఇచ్చుటం ఎగుమతులగూర్చి మాట్లాడుచు జిల్లావాసులకు తగినంత ధాన్యంపోను మిగతా ధాన్యమే ఎగుమతి చేయబడుననియు, పొగాకు వ్యాపారమునకు సంబంధించి సమస్యలన్ని సాధ్యమైనంతత్వరలో పరిష్కరించ ప్రభుత్వము వారాలోచించుచున్నారనియు చెప్పిరి.

మద్యపాన నిషేధం రద్దుగూర్చి మాట్లాడుచు ప్రభుత్వమువారు అన్ని విషయములు సమగ్రముగ ఆలోచించియే ఈ నిర్ణయమునకు వచ్చిరని రామమూర్తిగారు చెప్పిరి.

పొగాకు మార్కెటింగు కమిటి

పిమ్మట అడ్వొకేటు జరుగారు పొగాకు మార్కెటింగు కమిటికార్యాలయమునకు వెళ్లిరి. అచ్చట వారికి సన్మానపత్రం సమర్పింపబడెను. ఏలం అమ్మకపుశాల భవనపు శంఖుస్థాపనమును వీరు జరిపిరి. పొగాకుపరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వంవారు అన్ని విధముల పనిచేయుదరని రామమూర్తిగారు చెప్పిరి.

నేడు సాయంకాలం మునిసిపలు సంఘంవారు రామమూర్తిగారికి సన్మానపత్రం సమర్పించెదరు.

దేవకోటకోర్టుభవనాలకు నిప్పుపెట్టిన కేసు

48 గురికి శిక్షఖాయం ఒక్కని విడుదల

చెన్నపురి, డిశంబరు 10:—

దేవకోట దొమ్మికేసులో తుపడిన 49 గురు ముద్దాయిలలో ఆప్పీళ్లలో నిన్న న్యా॥ కింగు, న్యా॥ బక్కన్నగారలు తీర్పునిచ్చారు.

1942 ఆగస్టు 17వ తేదీన అక్రమసంఘంగా ఏర్పడి రామ్నాడుజిల్లా దేవకోటలో సివిల్‌కోర్టు రికార్డులకు, సామానులకు నిప్పుపెట్టించి కోర్టుభవనములను తగులబెట్టిరని 94 మందిపై ఆరోపింపబడెను.

రామ్నాడుజిల్లా స్పెషల్‌జడ్జి కేసును విచారించి 66 మందిని శేరస్థులుగ ఎంచి ఏడాది మొదలు పదేండ్లవరకు వివిధ విధముల ముద్దాయిలను శిక్షించి మిగతావారి నిర్దోషులుగ విడిచిపుచ్చెను. అందు 49 గురు హైకోర్టుకు అప్పీలు చేసిరి.

న్యాయమూర్తులు 48 మంది ముద్దాయిలు శేరముచేసిరని ఋజువైనదని వారిశిక్షను ఖాయపరచిరి. 49 వ దరఖాస్తుదారుడు శేరమొనర్చెననుటకు ఒక కాక్ స్టేబిల్ మాత్రమే సాక్ష్యమొసంగుటవల్ల అది తగిన ఆధారమగాదని న్యాయమూర్తులతని విడుదల కత్తర్వుచేసిరి.

కామేశ్వరమ్మగారి సందేశం

1-వ పేజి తరువాయి

స్థలాలలోనున్న అభీష్టం కార్యరూపం దాల్చును.

కేవలము పొట్టకూటికై నెలజీతములకు పంపాదించు వ్యక్తులను తయారుచేయుటకై ఈ కళాశాలల పూనుకొనవద్దని నమ్ముచున్నాను. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన స్త్రీలు ప్రజాహిత తీరిలో అగ్రస్థానం ఆక్రమించుకొను అర్హులవారుగను దేశపు విజ్ఞానాభివృద్ధికి తోడ్పడు శక్తిగలవారుగను యుండవలెను. దేశంలోని ఇతర కళాశాలల ప్రతిగ ఈ కళాశాలకేవ్వడిక లాభములేదు. అదర్శప్రాయులగు గృహిణులను, ఉన్నతాదర్శప్రియులగు కల్లులను, త్యాగశీలురగు దేశసేవికలను కూడుచేయు సంస్థగ ఈ కళాశాలవర్ధిల్లవలెను. కేవలము గణితశాస్త్రమను ప్రాచీన అగుణికచరిత్రలను శిక్షణ గరుపుట నిరుపయోగము. గృహనిర్వహణమునకు శిశుపోషణకును అవసరమగు శాస్త్రవిజ్ఞానము పశనీయాంశములగు ప్రధానస్థానము వహింపవలెను.

అఖిలభారత మహిళాసభవారి ఆధ్వర్యమున ఢిల్లీలో నిర్వహింప బడుచున్న లేడీ ఇర్విను కళాశాలను ఆదర్శముగ దైకొనుట భావ్యమని నమ్ముచున్నాను. గృహనిర్వహణ శాస్త్రమునందు ప్రత్యేకపు డిగ్రీని ఏర్పరుచవచ్చును. ఆంధ్రమహిళా మహాసభవారి యాజమాన్యము ఈ కళాశాల నిర్వహణము కొనసాగిన ఎంతో సౌష్ఠవగనుండును. ఇట్లొనర్చిన పక్షాన ప్రోగచేయు బాధ్యతను కూడ ఈ సంస్థ భరించగలదు. ఆర్థికముగ రొట్టిలోపము లేకుండుటకును, శిక్షణ యొసగుటకు మంచి అర్హతలుగల అధ్యాపకులను సమకూర్చుటకును ఈ సంస్థ పూనుకొనగలదు. మునిసిపలు సంఘమువారి ఈ కళాశాల నిర్వహణ బాధ్యతను వహించుటకన్న ఈ కళాశాలను విశ్వవిద్యాలయపరమొనర్చి మహిళా మహాసభ ప్రతినిధులు, ఉన్నత విద్యార్థులతో కూడిన ఒక సలహాసంఘము నేర్పరచుటచే కళాశాల అన్ని విధముల వృద్ధిగాంగునని తేలుచున్నాను.

ఇటలీలో మిత్రసేనల పురోగమనం

ఏథెన్సు విమానాశ్రయం వైపు దాడి

ఆల్జీర్సు, డిశంబరు 9:—

జర్మనులు కొత్త టాంకుదళములను యుద్ధరంగంలోనికి తీసికొనివచ్చి తీవ్రంగా పోరాడుచున్నారు. సాంగ్రోనదికి ఉత్తరంగా 9 మైళ్ల దూరంలో ఉన్నటువంటి సీరోస్సాగ్నా అనే పట్టణమును గత శనివారు నాడు జర్మనులు తిరిగి పట్టుకొన్నారు. ఆ ప్రాంతంలోఉన్న బ్రిటిషు అష్టమసైన్యపు స్థావరములను తిరిగి బందోబస్తు చేసుకొన్నది. బ్రిటిషుసేన పెస్కారామీదికి నడిత్రిప్పోవలెనని సంకల్పించియున్నది. పెస్కారాకు 8 మైళ్ల దూరంలో ఇప్పుడు బ్రిటిషుసేన యున్నది.

అమెరికను పంచమసైన్యం కొమిసో నూగియోరు పర్వతములను తనవశముచేసుకొన్నది.

మాసియోరు పర్వతప్రాంతమంతా అమెరికను వశమైనది

మాసియోరు పర్వతప్రాంతం యావత్తు అమెరికనుసేన వశమైనది. వాయవ్యభాగంలోని కొన తప్ప మిగిలినదంతా వశమైనది. పర్వతాగ్రము కూడా అమెరికను వశమైనది.

బ్రిటిషు అష్టమసైన్యం పోరాడుతున్న రంగంలో వర్షాలు ఇంకా యెక్కువగానే కురియుచున్నవి. జగన్నాథ రధంలాగు అష్టమసైన్యం అడ్రియాటిక్కు తీరాన్ని వెంట నుండుకు పోతోంది. అమెరికను సైన్యం పోరాడుతున్న రంగంలో వాతావరణం బాగానే ఉంది. వరుసలో వరదలు తగ్గుచున్నవి.

నిన్న బ్రిటిషుసేన కామినో పర్వతానికి ఆక్వాపెండోలా అనే గ్రామాలను ఆక్రమించెను.

(1) ఓట్టోనా (2) ఓర్సాగ్నా (3) గ్వార్డియాగ్రిని అను 3 పట్టణములు వెలుపున్న ప్రాంతాలలోనే బ్రిటిషుసేన పోరాడుచున్నది. పెస్కారాకు చేరుటకు త్రోవలో ఓట్టోనా అనే పట్టణము కలదు. అదిగాటితే పెస్కారాలకు చేరవచ్చును.

ఏథెన్సువద్ద విమానాశ్రయములవైదాడి

గ్రీకులోని ఏథెన్సు నగరమునకు సమీపంలో ఉన్న ఎలూసిను విమానాశ్రయమునందు టాటోయి విమానాశ్రయంమీదను మిత్రవిమానాలు బాంబులు వేసెనని నాజీపోకోవద్దనున్న శత్రువిమానాలమీద కూడా బాంబులు వేయబడెను. ఈ విమానాడులలో 4 శత్రు విమానాలు ధ్వంసమైనవి. మన మిత్రవిమానాలు 7 కన్పించుటలేదు.

సినిమా భవనం కాలిపోయెను

ఒక లక్షరూపాయల నష్టం

హైదరాబాదు (సింధు) డిశంబరు 9:—

ఈవారి వేకువజామున యిక్కడ రాజ సినిమాభవనం తెరులబడి పూర్తిగా కాలిపోయెను. మంటలు సుమారు 4 గంటల సేపు చలరేగినవి. ఫైర్ ఇంజనులు చాలా కష్టమైన మంటలను ఆర్పగల్గెను. ఈ ప్రమాదంవల్ల ఒక లక్షరూపాయల ఆస్తి నష్టమైనది. అగ్ని ప్రమాదానికి కారణము తెలియలేదు.

భారత క్షామనివారణకు బ్రిటన్ నుండి సహాయము

లండను, డిశంబరు 8:—

భారత క్షామనివారణకు ఇంగ్లాండుయందలి భారతీయ సహాయ కమిటీ మరొక 25 వేల రూపాయలు పంపినది.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc.

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. : : Tele: 'OVERMATCH'

అనుభవ హోమియోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-8 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యశాస్త్రాలవారి పాఠ్యగ్రంథము. దీనిధర రు. 4/- కొలది ప్రతులుమాత్రమే మిగలవు. N. B. కాగితముధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

వసంత కుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణముఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. — కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

జె. కె. వారి గోనె సంచులు.



జె. కె. వారి నారసంచులూ, హెసియనులూ బరువైన వస్తువులు మోయటానికిన్నీ, దీర్ఘకాలము పనికివచ్చుటకూ దృఢతరముగా తయారు చేయబడినవి. అంచుల కుట్టు ప్రత్యేకించి గట్టిగా వుండటవల్ల రవాణాలో వస్తువులకు సంపూర్ణమైన భద్రత యుండును.

జె. కె. వారి నారసంచులూ, హెసియనులూ ముడిపదార్థాలకుగాని, తయారు పదార్థాలకుగాని పనికి వచ్చును. కోరిన యెడల ప్రత్యేకమైన సైజులలోనూ, రకములలోనూ వేరు వేరు పదార్థములు మోయుటకు సంచులు తయారు చేయబడును.

జె. కె. జూట్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్.

కాన్పూరు.

జె. కె. నిర్మాణము.

MEN wanted

AGED BETWEEN 18-38

The INDIAN AIR FORCE Technical Training Scheme offers the young men of India an excellent opportunity to learn a trade. The training does not have to be paid for; in fact, GOOD PAY, FOOD, CLOTHING and ACCOMMODATION is given to the trainee whilst he is learning.

Pay on entry varies from Rs. 40 to Rs. 60 per month (PLUS ALLOWANCES) according to the trade being learned.

After training it is possible to earn as much as Rs. 265/- per month, plus allowances.

Previous experience, although helpful, is not essential. The educational standard required is Matriculation or its equivalent with a sound knowledge of English and elementary Mathematics.

Full details can be had on application to any of the Technical Recruiting Offices listed below.

TRADES TAUGHT IN THE I.A.F.

Electrician, Fitter, Fitter Armourer, Fitter M.T., R.D.F. Mechanic, Instrument Maker, Metal Worker, Photographer, Wireless Operator Mechanic, Propeller Maker (Wood), Armourer, Flight Mechanic (Aircraft), Flight Mechanic (Engines), Instrument Repairer, M.T. Mechanic, R.D.F. Operator, Wireless Operator, Coppersmith, Blacksmith, Sheet Metal Worker, Welder, Fabric Worker, Carpenter, Accounting Clerk, General Duties Clerk, Clerks Special Duties, Equipment Assistant, Aircrafthand, Nursing Orderly, Air Gunner, Hydrogen Worker, Charging Board Operator, Balloon Operator, Sparking Plug Tester, Radio Telephony Operator, Teleprinter Operator, Clerks Pay Accounts, Clerks Equipment Accounts, Safety Equipment Workers, Safety Equipment Assistants, Educational Instructors.

Apply now to the nearest Technical Recruiting Office listed alongside.

THE TECHNICAL RECRUITING OFFICE,
Pudupet Lines,
Mount Road, P. O. MADRAS.

THE INDIAN AIR FORCE OFFERS YOUTH A CAREER

కావలెను

రాయల్ ఇండియన్ నేవీ

నౌకాదళంలో గాని, ఎలక్ట్రికియనుగా గాని 2 నుంచి 8 సం॥ల వరకు అనుభవముగల 18-35 సంవత్సరములలోపు వయస్సుగల పురుషులు కావలెను. మొదట జీతము రు. 100/-లతో ప్రారంభమై రు. 180/-ల వరకు హెచ్చింపబడును. భోజనము, యూనిఫారము, ఉచితము.

అభ్యర్థులు ఇంగ్లీషు గాని ఉర్దూ గాని మాట్లాడ గల్గియుండవలయును. తమ మాతృభాష చదువుకొని యుండవలెను.

దిగువపట్టణములలో సంచారము చేయుచున్న అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరు (ఆర్.ఐ.ఎన్.) గారికి స్వయముగా దరఖాస్తులు పంపుకొనుడు.

పట్టణము.	సందర్శించు స్థలము.	తేదీలు.
విజయవాడ	టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసు	డిసెంబరు 13.
కాకినాడ	ట్రావెలర్స్ బంగళా	డిసెంబరు 14 (మ॥) 15.
విశాఖపట్టణము	రెక్రూటింగు ఆఫీసు	డిసెంబరు 16 ఉ॥ 17,18 ఉ॥

విజయప్రదమైన రెండవ మాసము

10-12-43 శుక్రవారము నుండి

కృష్ణ ప్రేమ

(తెలుగు)

నేడే చూడుడు.

మద్రాస్-వెల్లింగ్టన్‌లో

సరస్వతీ టాకీస్‌లో

11-12-43 శనివారం నుండి

వి. కన్నాంబ, సి. ఎస్. ఆర్. ఆంజనేయులు నటించిన

"తల్లిప్రేమ"

(తెలుగు)

రోజు 2 ఆటలు సా॥ 5.45, రా॥ 9-45 గంటలకు.

ఋష్యేంద్రమణి — మహాలక్ష్మి
తమిళనాడు టాకీసువారి 'చెంచులక్ష్మి'లో

'చెంచులక్ష్మి'

అనాదిగా అహోబిలం హైందవులకు పుణ్యక్షేత్రం. ఇక్కడే పురాణపురుషుడు నరసింహస్వామి చెంచులక్ష్మితో కేంద్రకి భక్తులకు తన దర్శనాన్ని యిస్తాడు. ఈ నరసింహుడు సామాన్య మానవస్వరూపంతో ఒక పెంకి చెంచుపడుచును ప్రేమించి, లాలించి, పంచించి తన ప్రణయలీలల్ని చూపెట్టాడు. ఈ లీలల్ని మన పల్లెప్రాంతాలలో యీ నాటికీగూడా 'చెంచునాటకం' అంటూ ఆడుతుంటారు.

ఈకథావస్తువునే ప్రాతిపదికగా తీసుకొని తమిళనాడు టాకీసువారు యీ చిత్రాన్ని నిర్మాణంచేస్తున్నారు. సాంద్రారణ్య ప్రాంతాలలో నడచిన ప్రణయగాథ అనడచేత దీనికి సంబంధించిన దృశ్యాలు-ప్రకృతి యొక్క సౌందర్యస్వరూప ప్రతిబింబాలు కన్నుమిందు తీసుకోబడ్డాయి.

నాగయ్య, నారాయణరావు, కమలకోట్నీస్, ఋష్యేంద్రమణి, లంక సత్యం మొదలయిన సుప్రసిద్ధ తారాగణం ఈచిత్రంలో పాల్గొంటుంది. తమిళనాడులో కొత్త కళాభిరుచుల్ని చూపటంలో 'ప్రోగ్రెసివ్ డైరెక్టరు' అని పేరుబొందిన ఎస్. సౌందరరాజన్ గారు ఈచిత్రంయొక్క దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి మొదటి వారంలో ఈచిత్రం తెలుగుదేశ ముఖ్యకేంద్రాలలో ప్రేక్షకులను సందర్శిస్తుంది.

తెలుగు:
వెల్లింగ్టన్—"కృష్ణప్రేమ"
సరస్వతి—"తల్లిప్రేమ"

హిందీ:
సాగర్—"నజ్మ"
పారగన్—"బడాల్టీ దునియా"
స్టార్—"కిస్ మెట్రో"
సెలెక్ట్—"ఫన్ ఘట్"

17 తేదీ డిసెంబరు విడుదల . . . .



జెమిని

మాంగల్య తేజము

దిగువ కేంద్రములలో

బెజవాడ	—	మారుతి సినిమా
రాజమండ్రి	—	కృష్ణా
కాకినాడ	—	సినిమా మెజస్టిక్
మచిలీపట్నం	—	మినర్వా
నెల్లూరు	—	వినాయక సినిమా
గుంటూరు	—	జూపిటర్ టాకీస్



శ్రీకాకుళంలో గవర్నరు

1-వ పేజి తరువాయి

తం 20,000 లు జనాభా కలిగి ఉత్తర విశాఖ జిల్లాకు కేంద్రమగాన, పెద్ద పట్నముగను నదియొడ్డు; సముద్రపు దరిని అనుకూల వాతావరణముతో వెలరాయు చున్నదనియు చెప్పిరి.

మరియు ప్రస్తుత విశాఖపట్నంజిల్లా చాల పెద్దదగుటయే పరిపాలనా సౌకర్యములకు జిల్లా విభజన మవసరమనియు అందువలన ప్రత్యేకముగా శ్రీకాకుళంజిల్లా యను పేర పేరుపరచి, శ్రీకాకుళమును దానికి ముఖ్యపట్నముగా ఏర్పాటు చేయవలసినదని సూచించిరి. నగరమునకు నుంచినీటి కుళాయిల స్కీము 1939 సం॥ అమోదింపబడి అందుకు పన్నులు వసూలు జరుపుచూ, పూండి నీటిసప్లయి ఏర్పాట్లు చెనుకబడి నందున పాధ్యమైనంత వేగముగా కొళాయిలు పెట్టించమనియు కోరిరి.

పురాతనంగా స్థాపింపబడిన యీపట్టణపు హైస్కూలు ప్రభుత్వమునుండి 1885 పురపాలక సంఘమువారికి 100 మంది పిల్లలతో చిన్న బిల్డింగుతో నీయబడెను. ఇపుడు 1628 విద్యార్థులతో నాలుగు పెద్ద బిల్డింగులతోనవలరాచున్నది గాని అట్టిబరు 31 నే తుపానువల్ల బిల్డింగులు గొప్ప నష్టమొందియు, నేలమట్టమైయుండెను. గాన ప్రభుత్వంవారు రూ 16000 పాఠశాల మరమ్మతులకు యివ్వవలయునని విన్నవించిరి. మట్టి గోడల బిల్డింగులు సర్వజాతనమగుటచే వాటి స్థానే పక్కా బిల్డింగు మేడలు కట్టుటకు రూ 31000 గ్రాంటు యిప్పించమని కోరిరి.

గవర్నరుగారి ప్రత్యుత్తరం

గవర్నరుగారు ప్రత్యుత్తరమిచ్చుచు ఈ జిల్లా చాలా పొడవైనది, పెద్దదేయనియు రెండుగ విభజింపబడిన శ్రీకాకుళానికి ప్రాముఖ్యత యీయబడుననియు, నీతికొళాయి విషయంలో ప్రయారిటీ లిస్టులో ప్రథమ స్థానే యుంచబడినదనియు, హైస్కూలు మరమ్మత్తులనుగురించి తగు విధమగు ప్రోత్సాహ మొసంగబడుననియు చెప్పిరి.

పిమ్మట శ్రీ కొళాకా అప్పారావునాయుడు శ్రీ వరదా కామేశ్వరరావు నాయుడు గార్లు గవర్నరుగారితో సంభాషించిరి.

రిలీఫు కమిటీవారి విజ్ఞప్తి

శ్రీకాకుళం డివిజనల్ టైక్లోన్ రిలీఫ్ కమిటీ తరపున శ్రీయుతులు రా॥ సా॥ కొళాకా అప్పారావునాయుడు, పుల్లెల సీతారామయ్య పంతులు (పబ్లిక్ ప్రాసిక్యూటర్) చల్లా నరసింహనాయుడు గార్లు గవర్నరుగారి వద్దకు రాజకీయమగు జనిరి. అగాలివాన భీభత్సమునకు నష్టపోయిన యీ ప్రాంతంలో 650 గ్రామములకు ఆయా ప్రాంతములకు గలిగిన నష్టములకు తగిన రామాసాగా ల్యాండు రెవిన్యూ రెమిషన్ యిప్పించగలందులకు, వెంటనే యీ ప్రాంతానికి నిర్బంధముగా రేషనింగు అమలు జరుపవలెననియు యీ ప్రాంతంలో పంట యీప్రాంతానికి గి పెలలకి వచ్చునుగనుక యితర ప్రాంతాలనుండి ఆహార ధాన్యములను సప్లయి చేయించగలందులకు చౌకరకం డిపోలు తెరుచుటకు, గృహనిర్మాణమునకు వలయు కలప, గడ్డి, పంటకు వలయు యెరువు, విత్తనములను పుచితముగా గాని కొద్ది వెలకుగాని దయచేయించవలెననియు తక్కావీ బుణములు కూడా యీ ప్రాంతీయులకు గ్రాంటుచేయవలెననియు కోరిరి.

మునిసిపాలిటికి సహాయం

శ్రీకాకుళం మ్యునిసిపాల్టికి విపరీతమైన నష్టం కలగుటచే ఉదారమైన విరాళములు, గవర్నమెంటు ఆస్పత్రిలో వలయు మరమ్మత్తులకు గ్రాంటు దయచేయవలెనని, కొటకముచే నలిగియున్న ప్రజకు ఘోరమైన తుపాను ప్రళయము ప్రజ ఆర్థిక జీవనము కృశింపజేయుటచే కరువు, తుపాను బాధితుల కష్ట నివారణకై కళింగపట్నమునుండి నవుపడా రయకు గల పూర్వపురోడ్డును పునర్నిర్మింపవేడిరి. అందుకు గవర్నరువారు తుపాను నివారణకుగాను ఉదారమైన గ్రాంటు యిచ్చెదమనియు, కవుపడా కళింగపట్నము రోడ్డు వేయించునిమయమై ఆలోచించునట్లుగ చెప్పిరి.

గంట 12-45 లకు గవర్నరుగారు శ్రీకాకుళం విడిచి విజయనగరం చెరిరి.

శ్రీకాకుళం డివిజనల్ రిలీఫ్ కమిటీ

శ్రీకాకుళం, డిసెంబరు 9:—

శ్రీకాకుళం డివిజనల్ టైక్లోన్ రిలీఫ్ కమిటీవారు 5-12-43 తేదీని వారి ఆఫీసులో సమావేశమై రిలీఫ్ కమిటీకి శ్రీయుతులు పి. యస్. ఆచార్య బి. ఏ., జుధ్యాల సుబ్బారావు, కిల్లాన రామన్న గార్లను సభ్యులుగా చేర్చుకొనిరి.

మేయరు వరదల సహాయనిధి

మదరాసు, డిసెంబరు 10:—

మదరాసు వరదల సహాయనిధికి మదరాసు తి యేటర్స్ లిమిటెడువారు రూ 460 యిచ్చిరి. బక్రీదు పండుగనాడు వారి స్వంత తియేటర్సు ప్రభాతులో బ్రాడ్వే ట్రాకీసులో రెండు హిందీ ఫిల్ములను, కినిమా సెంట్రలులో ఒక ఇంగ్లీషు చిత్రమును యీ నిధి సహాయార్థము ప్రదర్శించి దానిలో వచ్చిన ద్రవ్యము (460) మేయరు డా॥ నియంతుల్లా గారికి మేనేజరు కన్నభిరామనగారు అందజేసిరి. మేయరు కృతజ్ఞత చెప్పిరి.

టర్కీ విదేశాంగవిధానం

1-వ పేజి తరువాయి

ఈవిధమైన టర్కీ జైఖరి టర్కీ ప్రజాపక్షం (పార్లమెంటరీ గ్రూప్ పార్టీ) నిర్ణయానికి విరుద్ధంకాదు. బ్రిటనుతో ఇంతవరకు టర్కీ చేసుకొనియున్న ఒడంబడిక హద్దులు దాటకుండా, అంతిలోగా మిత్రరాజ్యములతో టర్కీ సర్వవిధములైన ఒప్పందములు చేసుకొనవచ్చునని గత నవంబరు 17 తేదీని టర్కీపార్లమెంటరీగ్రూప్ పార్టీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

టర్కీలో అభిప్రాయం

అంకారా, డిసెంబరు 9:—

మిత్రమండలి ఆదర్శములతో ఏకీభావం గలిగి టర్కీవున్నట్లు తదనుగుణంగా మిత్రమండలి ఆస్థులలో ప్రధానస్థానం టర్కీకి చెందిపోయినట్లు కెయిరో సమావేశంవల్ల విదితే మయినదని అంకారానుండి రాయిటరు ప్రత్యేకవిలేఖరి సందేశం. బాల్కన్ రంగంలో రష్యా ఉద్దేశములుకూడ స్పష్టముగా తెలిసిపోయినవట.

మిత్రమండలి విజయసాధనలో టర్కీ శ్రద్ధాళువైవున్నదని, మిత్రమండలి గానిచిన కెయిరో సమావేశప్రకటన ద్వారా వెల్లడయిన దని టర్కీ రాజకీయ వర్గాలలో అనుకుంటున్నారు.

రుమేనియా, హంగరీ బల్గేరియా దేశాలలో, కెయిరో చర్చల వార్తలు విని బాంబులు నెత్తిపడ్డ విధమైనది. ఆ దేశములలో ఇంతవరకు ఈ విషయమై పత్రికలలో వ్యాఖ్యానమేమీ రాలేదు.

అక్షరాజ్ఞ విలేఖరులతో ముచ్చటింపు

టర్కీవిదేశాంగమంత్రి సుకూరారానాడు రుమేనియా, హంగరీ, జపాన్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటించి, కెయిరో సమావేశం సంగతులు కొన్ని చెప్పి, టర్కీ విదేశాంగనీతిని వారికి స్పష్టీకరించాడు.

జర్మనీలో మూగనోము

జర్మనీలో రాజకీయ వ్యవహారదక్షులెవరూ ఇంతవరకు కెయిరో సమావేశంపై ఏవిధమైన వ్యాఖ్యచేయలేదని జర్మను వార్తాసంస్థ విదేశాంగ వ్యవహారవిలేఖరి ప్రకటించాడు.

—

విమానఘ్న శతఘ్నుల ప్రాక్టీసు

మదరాసు, డిశంబరు 10:—

మదరాసు ఉత్తర భాగములో యీ దినం రాత్రి 8, 9 గంటలమధ్య విమానఘ్న శతఘ్నుల ప్రాక్టీసు జరుగును.

కోయంబతూరులో ప్లేను నివారణకు తగు చర్యలన్నియు గైకొనబడెనని యు ప్లేను తగ్గిపోయినదనియు ప్రభుత్వం వారు ప్రకటించుచున్నారు.

స్వస్తిక్ 777 వాషింగు సోపు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్. (Reduced) వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 21 బేకర్ స్ట్రీట్, జి. టి. మదరాసు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు — రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-2-0 — పేదరిసైజు కమలం 1-కి రు. 0-14-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు పేదరిసైజు

కమలం 1కి రు. 1 — కమలం 1కి అ॥ 12

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లుబట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.

ప్రేక్షకులదృష్టియంతయు

మంచలిలో

రమోలా మీదనే వాలియున్నది.

జ్యోతిప్రకాశ్, గ్యాని, రాండుగారి నటించిన ఫిలిము.

ఇపుడు ప్రదర్శింపబడుచున్న స్థలములు.
కృష్ణా టాకీస్ రాజమండ్రి. | పాండురంగ టాకీస్ ఏలూరు.

అహోబిలక్షేత్రంయొక్క మహాత్మ్యాన్ని చూపే మహత్తర పౌరాణికచిత్రం

—: పాటలు : మాటలు :—
సముద్రాల రాఘవాచారి

"పెట్టు లెక్కలలా నరహరి, పుట్ట లెక్కలలా—పెట్టు లెక్కలనే భామా, పుట్ట లెక్కలనే"—అనే యీ జానపద సమ్మోహన గీతాన్ని మనం వింటూంటాము. ఈ గీతాన్నే ఆ పెంకెపిల్లవాడు, అంతకంటె ఆ పెంకె చెంచుపడుచు తమ ప్రణయ లీలలో ఆలాపన చేస్తున్నారు. ఈ ప్రణయ గీతారాధకుల జీవిత ప్రతిబింబమే——

—: తారాగణం :—
నాగయ్య
నారాయణరావు తో
కమలా కోట్నీస్
ఋష్యేంద్రమణి
లంక సత్యం

తమిళనాడు టాకీస్ వారి

చెంచులక్ష్మి

దర్శకుడు—ఎస్. సౌందరరాజన్

Produced by:
The Tamilnadu Talkies,
KILPAUK, MADRAS

Distributors for Andhra:
Chamria Talkie Distributors,
MADRAS

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.